సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




మంగళవారం 22, అక్టోబర్ 2024 8 పేజీలు

# అదుపు తప్పి కాలువలో పడిన ట్రాక్టర్..

## ఇద్దరు మృతి





కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) : ఎన్ ఎస్ పి కాలువలో పడిపోయిన ట్రాకర్ అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి చెందిన సంఘటన సోమవారం బోడియతండ గ్రామ సమీపంలో గల కట్టేబోడు బ్రిడ్జి వద్ద జరిగింది.వివరాలు వైరా కు చెందిన ట్రాకర్ రఘునాథపాలెం మండలంలోని గణేశ్వరం గ్రామం వెళ్లి తిరిగి వచ్చే క్రమంలో కొణిజర్ల మండలంలోని బొడియతండ సమీపంలో గల కట్టేబోడు బ్రిడ్జీ వద్దకు రాగానే ఒక్కసారిగా అదుపు తప్పి కెనాల్ లో పడిపోవడంతో అందులో ప్రయాణిస్తున్న వైరా శాoతినగర్ పాత తండాకు చెందిన భానోత్. భీందేవ్(45),భూక్యా.సైదులు(50) మృతి చెందారు. భేందేవ్ కు భార్య లక్ష్మి కుమారుడు,కూతురు ఉన్నారు.సైదులు భార్య అచ్చమ్మ,ఇద్దరు కూతుర్లు ఉన్నారు.పోలీసులు ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపట్టి మృతదేహాలను వెలికి తీశారు. కేసునమోదు చేసి విచారిస్తున్నారు.



# మత్తుకు బానిసగా బాల్యం

- మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న బాల్యం
- చిన్న వయసులోనే దురలవాట్లతో జీవితాలు నాశనం
- తల్లిదండ్రుల పర్యవేక్షణ , పరిమితికి మించి డబ్బు : ఇవ్వడమే ప్రధాన కారణం !!!!



కరకగూడెం , సూర్య (మేజర్ న్యూస్ ) - పట్టణాలలో, నగరాలలో విధ్వంసాలు సృష్టించిన ఉత్ప్రే రకాల వాడకం ప్రస్తుతం మారుమూల ప్రాంతాలకు ఎగబాకింది ధర తక్కువ నిషా ఎక్కువ అన్నట్టు అంగట్లో విరివిగా దొరికే బోనో ఫిక్స్, వైట్నర్, పాలిస్ & ఫెవికిక్ లాంటి ఉత్ప్రే రకాలు భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థ కంగా చేస్తుందనడంలో సందేహం అక్కర్లేదు. పిల్లలపై పెట్టుకున్న తల్లిదండ్రుల ఆశలు ఆశయాలను ఈ ప్రమాదకరమైన పదార్థాలు అడియాసలు చేస్తున్నాయి.నిషేధిత మత్తు పదార్థాల వాడకంతో యువరక్తం కలుషితమవుతుంటే మరోవైపు ఉత్ప్రే రకాల వాడకంతో చిన్నారుల జీవితాలు చిద్రమవుతున్నాయి.

2లో

సూర్య వార్తకు స్పందన



## పీహెచ్‌సీలో వసతులపై కలెక్టర్ ఆరా

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ : ఇటీవల సూర్యలో ప్రచురితమైన కథనాలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి పై ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా ఉన్నతాధికారులు తిరుమలాయపాలెం మండలంలోని కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్. శ్రీజ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.

2లో

## నెల్లిపాక పోస్ట్ ఆఫీస్‌లో లక్షల కుంభకోణం

పేదల సొమ్మును కాగేసిన పోస్టుమాస్టర్

లబో దీపోమంటున్న బాధితులు



3లో



# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం

జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్

### అమరవీరుల త్యాగాలు మరువలేనివి - ఎస్పీ రోహిత్ రాజు





పరేడ్ గ్రౌండ్లో అమరవీరుల సంస్మరణ దినోత్సవంను ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసులు





కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రాపురంలో గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం(ఫ్లాగ్ డే)ను సోమవారం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కలెక్టర్‌ను ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు.

2లో

# పోలీసుల త్యాగాలతోనే ప్రగతికి బాటలు

ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్










ఖమ్మం, సూర్య బ్యూరో ::: శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మ రణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ అధికారులు, సిబ్బంది, అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి, శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత, అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు.

2లో

# మత్తుకు బానిసగా బాల్యం

మొదటి పేజీ తరువాయి

స్వశక్తితో వేయాల్సిన చిన్నారుల అడుగులు సొల్యూషన్ బారినపడి తూగుతున్నాయి . ప్రాథమిక దశలోనే విద్యార్థులు విచ్చలవిడిగా ఈ రకమైన రసాయన పదార్థాలను ఆస్వాదిస్తూ మత్తులో తేలి ఆడుతున్నారు. పాలిష్, వైట్నర్, పాలిష్ రిమూవర్, పంచర్లు వేసే బోనఫిక్స్ లాంటి వాటిని వాసన చూస్తూ మత్తును ఆస్వాదిస్తున్నారు. కొందరైతే ఏకంగా శానిటైజర్ ను కూడా మత్తు కోసం వాడుతున్నారని సమాచారం. ఇటువంటి పదార్థాలు తీసుకున్నప్పుడు వికటించిన సందర్భాలలో మాత్రమే అవి బయటకు వస్తాయి వీటిని ఉపయోగించే వారి సంఖ్య పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాలలోనూ పెరిగిపోతుందని సమాచారం.

### సరికొత్త దారుల్లో మత్తు పదార్థాలు

వినూత్నమైన రీతిలో మత్తులోకి జారుకుంటూ యువత తమ భవిష్యత్తును అగమ్య గోచరం చేసుకుంటున్నారు. బోనో ఫిక్స్ వంటి ఉత్రే రకాల కొనుగోళ్లు అధికంగా ఉండటంతో పలు దుకాణదారులు ఈ రకమైన రసాయనాలను విక్రయించేందుకు సన్నద్ధమవుతున్నారు. మారుతున్న సమాజ సమీకరణం లో భాగంగా ఆన్లైన్ షాపింగ్ సైట్లలో వీటి ఆర్డర్లు అధికం. బడి వయసు పిల్లలు అమ్మాయిలైతే వీరిలో చిన్నవయసులోనే శారీరక మార్పులు అతి త్వరగా వచ్చే అవకాశం ఉంది. పిల్లలు ఈ రకమైన రసాయనాలను వాడి అపస్మార్క స్థితిలో చేరినప్పుడు తల్లిదండ్రులు పరువును దృష్టిలో పెట్టి తమ పిల్లలు అనారోగ్య బారిన పడ్డారని సదిరి చెప్పే సందర్భాలు లేకపోలేదు . యుక్తవయసు, చిన్నారులు అత్యధిక స్థాయిలోకాలను వినియోగిస్తున్నట్టు సమాచారం వీరిలో అధికంగా నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులు ఉండటం కొంత ఆందోళన కలిగిస్తుంది . బహిరంగ మార్కెట్లలో ఈ రసాయనాలు సులభంగా దొరకడంతో పాటు అతి తక్కువ ధరకే లభ్యమవుతున్నాయి. వీటిని ఒక పొడవాటి ప్లాస్టిక్ సంచిలో నాలుగు నుంచి ఐదు చుక్కల ద్రవణాన్ని వేసుకొని అగ్గి ముట్టించి పొగ పారుతున్న క్రమంలో ముక్కు, నోటి ద్వారా ఈ రసాయనాన్ని పీల్చడం వల్ల ఒకరకమైన మత్తు వస్తుందని సమాచారం. ఈ మత్తు మహమ్మారి ఆవహించిన పసి హృదయాలు బానిసలుగా మారుతున్నాయి.

### అత్యంత ప్రమాదకరం : వైద్యాధికారి కారం మధు



ఈ రకమైన రసాయనాలు ఒకసారి పీల్చితే మెదడుపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది... పదే పదే వాటి కోసం ఆరాట పడుతుంటారు. ఇవి సైంటిఫిక్‌గా పాయిజన్ రసాయనాలు ఎవరైనా వీటి ఉచ్చులో పడినట్లైతే తగు వైద్యం , కౌన్సిలింగ్ అందించి వారిని మామూలు మనుషులుగా చేయవచ్చు..

### డ్రగ్స్ కు బానిసలై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : ఎస్సై రాజేందర్




గంజాయి , నికోటిన్ , బోనోఫిక్స్ ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దు. వీటిని సేకరిస్తూ ఎవరైనా చిక్కితే కఠినమైన కేసులు నమోదవుతాయి . మత్తు పానీయాలు తీసుకునే వారు ఎవరైనా ఎక్కడైనా కనిపిస్తే పోలీస్ వారికి సమాచారం ఇచ్చి యువత భవిష్యత్తును కాపాడండి .

# పోలీసుల త్యాగాలతోనే ప్రగతికి బాటలు









మొదటి పేజీ తరువాయి

అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు. పోలీసు అమర వీరులకు నివాళు లర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించే సమయంలో తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితంగానే అన్నారు. ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పాక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సమాజం కోసం, భవిష్యత్తు తరాల కోసం, ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని, వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు. అనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25 అండ్ 27న సైకిల్ ర్యాలీ, 26వ తేదీన రక్తదానం శిభిరం, 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు , 28 వ తేదీన విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు, 29 వ తేదీన ఆన్‌లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ (ఆడ్మీన్) నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయబాబు, ఏసీపీలు వేంకటేశ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, రఘు, సాంబరాజు, రవి, మల్లయ్య, నర్సయ్య, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, అప్పలనాయుడు, సిఐలు ఉదయ్ కుమార్, బాలకృష్ణ, రమేష్, భానుప్రకాశ్, సాగర్, రాజు, తిరుపతి, కిరణ్ కుమార్, మురళి, రాజిరెడ్డి, రామకృష్ణ, సతీష్, మోహన్ బాబు, హనుక్, స్వామి, పాల్గొన్నారు.

# శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్

మొదటి పేజీ తరువాయి



అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘ విద్రోహా శక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ అమర వీరుల త్యాగం భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందన్నారు . శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మాత్రం మేల్కొనే ఉంటుందని ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కాపలా కాస్తుంటారన్నారు . ఎండ,వాన,పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా వదిలేసి ,ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీరమరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి,గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం. 1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పిగొట్టిన రోజు ఇదని తెలిపారు. ఈ సమరంలో 10 మంది జవాన్లు అమరులయ్యారని, 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులోని అక్షయచిన్ ప్రాంతంలో సుమారుగా 16,000 అడుగుల ఎత్తులో తీవ్రమైన చలిలో కాపలా కాస్తున్న సిఆర్‌పిఎఫ్ జవాన్లు, దురాక్రమణకు ప్రయత్నించిన చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర జవాన్లు ప్రాణాలర్పించడం జరిగిందని తెలిపారు. అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమన్నారు .విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెల కట్టలేనివి చెప్పారు. అమర వీరులయిన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31జాతీయ ఐక్యతా దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సంవత్సర కాలంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో అమరులయిన 214 మంది పేర్లను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్ చదివి వినిపించారు. అనంతరం జిల్లా కలెక్టర్,ఎస్పీ గార్లతో పాటు అక్కడ పాల్గొన్న అధికారులంతా అమరవీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్,డిఎస్పీలు చంద్రభాను,రెహమాన్,మల్లయ్యస్వామి,రవీందర్ రెడ్డి,సతీష్ కుమార్,ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు,పోలీస్ కార్యాలయ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీలో వసతులపై కలెక్టర్ ఆరా






మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా డైలీ వారి ఓపి రికార్డులను, సిబ్బంది సమయ పాలనను, పరిశీలించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో మాట్లాడి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్య విధాన పరిషత్ లోని డాక్టర్లు యొక్క సమయపాలన గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది డాక్టర్ కి మరియు సిబ్బందికి మధ్య ఉన్న మనస్పార్థాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కారం చూపుతానని హామీ ఇవ్వడం జరిగింది.

## దసరా దీపావళి కానుకగా మహిళలకు చీరలు పంపిణీ చేస్తాం : ఎమ్మెల్యే జారె




దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దసరా, దీపావళి కానుకగా మహిళలకు అందిస్తున్న చీరల పంపిణీ కార్యక్రమాన్ని గండుగులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న చేనేత కార్మికులకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వారి చేతులతో నేసిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేయాలని, తద్వారా స్థానిక చేనేత కార్మికులు ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి వారికి అండగా నిలబడటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్థానికంగా చీరల తయారీకి కొద్దిపాటి ఆలస్యం అయినందున దసరాకు అందించలేకపోయామని త్వరలో రాబోయే దీపావళి సందర్భంగా దసరా దీపావళి కానుకగా ఈ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామపంచాయతీ అధికారులు, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు స్వయంగా తెలుసుకుంటే పరిష్కారం చూపగలం : ఎమ్మెల్యే జారె




దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)- మీ ఎమ్మెల్యే..మీ ఇంటికి... కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలవ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగవ విడత మంజూరు చేసిన కళ్యాణలక్ష్మీ, సాధిముబారక్ చెక్కులను అంకంపాలెం,సుధాపల్లి, పట్వారిగూడెం, పార్కలగండి చిల్లగుంపు, పెద్దగొల్లగూడెం, చిన్నగొల్లగూడెం, మల్కారం, దమ్మపేట, మందలపల్లి, అలిపల్లి, వడ్లగూడెం, ముష్టిబండ, గట్టుగూడెం, ముద్దులగూడెం, నాచారం, నాగుపల్లి, లింగాలపల్లి, జమేదార్ బంజర గ్రామాలలో పర్యటించి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అలాగే ఆ గ్రామాలలో స్థానికంగా ఉన్న సమస్యలు స్వయంగా గమనిస్తూ పరిష్కారం కోసం వెంటఉన్న అధికారులకు సూచనలిచ్చారు ఈ సందర్భంగా అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న పలువురిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తానన్నారు. చిన్నగొల్లగూడెంలో జోనుబోయిన మల్లయ్య కాలు ఇన్ఫెక్షన్ కారణంగా తొలగించగా పరిశీలించి కృత్రిమ కాలు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు, రెవిన్యూ, పలుశాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీలో గందరగోళం




**ద్వాక్రా లో ఉన్న మహిళలకే చీరలు పంపిణీ**

**గత ప్రభుత్వం లాగే అందరికీ చీరలు పంపిణీ చేయాలి**

**చీరలు అందరికీ పంపిణీ చేస్తాం తహశీల్దార్ బి సంధ్యారాణి**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)- బతుకమ్మ పండుగ ముగిసిన అనంతరం పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరల కార్యక్రమం గందరగోళ పరిస్థితి ఏర్పడింది. కేవలం ద్వాక్రాలో ఉన్న మహిళలకే చీరలు పంపిణీ చేస్తున్నారని గ్రామస్తులు, మహిళలు, అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే సోమవారం మండల పరిధిలోని రావికంపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో బతుకమ్మల చీరలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ద్వాక్రా లో ఉన్న మహిళలకు, ఎస్టీల్లో 18 సంవత్సరాలు దాటిన మహిళలకు, మాత్రమే చీరలు వచ్చాయని వారికి మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు గ్రామస్తులకు తెలపడంతో ఒక్కసారిగా గ్రామస్తులు మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్వాక్రాలో ఉన్న వారే మహిళల తాము మహిళలం కాదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది నిరుపేదలు ద్వాక్రాలో లేకుండా కూలినాలీ చేసుకుని జీవనం సాగిస్తున్నారని. అలాంటి వారిని గుర్తించరా అని ప్రశ్నించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కులం మతం భేదం అనే తేడా లేకుండా మహిళలందరికీ రేషన్ కంట్రోల్ షాపుల ద్వారా చీరలు పంపిణీ చేశారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పండుగ ముగిశాక కూడా భేదాలు చూపించడం బాధగా ఉందన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన విధంగానే ఎలాంటి విభేదాలు లేకుండా మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

**మహిళలందరికీ చీరలు పంపిణీ - తహశీల్దార్ బి సంధ్యారాణి**

రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా 50 శాతం చీరలు పంపించడం జరిగిందన్నారు. మొదటగా ద్వాక్రా మహిళలకు, ఎస్టీలకు పంపిణీ చేయడం జరుగుతుంది. రెండో విడతలో వాచ్చే చీరలు మిగతా మహిళలందరికీ కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చీరల పంపిణీలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవద్దని మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- మండలంలో కిన్నెరసాని ,గోదావరి నదుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్ఐ నరసింహారావు అన్నారు. సోమవారం తహసిల్దార్ ముజాహిద్ ఆదేశాల మేరకు బుడ్డగూడెం, ఉప్పుసాక గ్రామాలలోని కిన్నెరసాని నది నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతాలను గుర్తించి జెసిబి తో కందకాలు తీయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే ఎంతటి వారైనా క్షమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# దమ్మపేటలో మదర్ మహిళా శక్తి మహిళా సంఘం ఏర్పాటు.. కమిటీ ఎన్నిక..




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదికలో సోమవారం స్థానిక మహిళల ఆధ్వర్యంలో మదర్ మహిళా శక్తి మహిళా సంఘం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలోనే సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఎస్ నాగలక్ష్మి, ఉపా అధ్యక్షురాలిగా రాజేశ్వరి, సెక్రటరీ గా షేక్ మహబూబ్బి, ట్రెజరర్ గా వి.. సత్తెమ్మ, ప్రచార కార్యదర్శిగా పి. దేవి, సహాయక కార్యదర్శి గా యన్. కుసుమ, 20 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను మహిళలు కలిసికట్టుగా ఉండి ఎదుర్కోవాలన్నారు. ఈ దిశలోనే మహిళా హక్కుల సాధన కోసం ప్రతి మహిళా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మదర్ మహిళా శక్తి సంఘం మహిళల సంక్షేమం కోసం ఉదయించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నెల్లిపాక పోస్ట్ ఆఫీస్‌లో లక్షల కుంభకోణం

**పేదల సొమ్మును కాజేసిన పోస్టుమాస్టర్**

**లబో దిబోమంటున్న బాధితులు**




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని నెల్లిపాక బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో లక్షల కుంభకోణం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. వివరాల్లోకి వెళితే పోస్ట్ ఆఫీస్ లో గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు ఖాతాలలో ప్రజలు తమ సొమ్ములను టైమ్స్ డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, పోస్ట్ ఆఫీస్ సేవింగ్ ఖాతాలలో వివిధ గ్రామాల వారు తమ సొమ్ములను పొదుపు చేసుకుం టున్నారు. తపాలా శాఖలో ఉన్నటువంటి సుమారు 2000 మంది పైచిలుకు ఖాతాదా రులు ఎక్కువమంది నిరక్షరాశులుగా ఉండటంతో దానిని అదునుగా తీసుకున్న పోస్ట్ మాస్టార్ విత్ డ్రా ఓచర్స్ మీద సంతకం తీసుకొని అమాయకమైన ప్రజలను మోసం చేసి లక్షల రూపాయలను దోచుకున్నాడు. అదే గ్రామంలో కొందరు మెయిన్ బ్రాంచ్ కి వెళ్లి లోను కోసం బ్రాంచ్ మేనేజర్ ని సంప్రదించగా తమ ఖాతాలో డబ్బులు లేవని చెప్పడంతో ఈ విషయాన్ని సదరు వ్యక్తి బట్టబయలు చేశాడు. ఖాతాదారుల ఫిర్యాదు మేరకు మణుగూరు సబ్ డివిజన్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ విచారణ చేపట్టి అవినీతి ఎంత జరిగిందో త్వరలోనే ప్రకటిస్తామని తెలియజేస్తూ రికార్డు పరంగా ఉన్నటువంటి ఖాతాదారుల ప్రతి పైసా తపాలా శాఖ అధికారులు చెల్లిస్తారని ఆయన తెలిపారు.

## బాబా గారి విగ్రహ ఆవిష్కరణ లో పాల్గొన్న ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) - మండల పరిధిలోని ముష్టిబండ వడ్లగూడెం రహదారిలో ఉన్న దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ బాధ్యులు రావు గంగాధర రావు ఆహ్వానం మేరకు ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షిరిడి సాయిబాబా మందిరంలో సోమవారం జరిగిన షిరిడి సాయిబాబా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని బాబా గారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ఆలయ కమిటీ ప్రధాన బాధ్యులు రావు గంగాధరరావును అభినందించారు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయాన్ని తీర్చిదిద్ది స్వామివారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయాన్ని అభివృద్ధి చేయడం పట్ల కమిటీ వారిని అభినందిస్తూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే జారే తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్న శెట్టి యుగంధర్, ఎర్రా వసంతరావు,రావు పండు బాబు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లాలి





పార్టీ కార్యకర్తల సమావేశంలోఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లే బాధ్యత పార్టీ కార్యకర్త పైన ఉన్నదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఇల్లందు పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల విస్తృత సమావేశంలో కనకయ్య మాట్లాడారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలని, రాబోవు స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించే బాధ్యత పార్టీ క్యాడర్ పైననే ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రతి ఒక్కరూ గెలిపిస్తారని ఆయన అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో కమిటీలు వేసి క్యాడర్ను బలోపేతం చేయాలని కోరారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదలకు, బడుగు ,బలహీన వర్గాలకు న్యాయం జరుగుతున్నదని, రాబోవు ఎన్నికల్లో పార్టీ మరోసారి విజయ డంకా మోగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు దొడ్డదానియల్ అధ్యక్షత వహించగా వైస్ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అనసూయ, మాజీ వైస్ చైర్మన్ పులిగండ్ల మాధవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి జాఫర్, హరిహర క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, కౌన్సిలర్లు, మహిళా సంఘ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెనాల్ బండ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల లోతు వాగు నుండి కెనాల్ బండ్ ప్లాంటేషన్ పనులను సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యవేక్షించారు . రైతులతో కలిసి స్వయంగా ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించారు . రైతుల భూములు కోతకు గురి అవుతున్న ప్రాంతం లోతు వాగు కిన్నెరసాని వాగు లో కలుస్తున్న ప్రాంతము నేల మెత్తటి ఇసుకతో ఉన్నదని , గతంలో రైతులు వెదురు మొక్కలు వేసినప్పటికీ కోతకు గురికావడం జరిగినదని రైతులు కలెక్టర్ కు చెప్పుకున్నారు . ఉపాధి హామీ పథకం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సమన్వయంతో యాక్షన్ ప్లాన్ తయారుచేసి పనులు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు . పాండురంగాపురం జెడ్ పి హెచ్ ఎస్ సందర్శించి క్రీడలలో రాణించిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ తిరుపతి, ఎం పి డి ఓ కే విజయ భాస్కర రెడ్డి ,తాసిల్దార్ జి వివేక్ , ఇరిగేషన్ డి ఈ రాణి , ఎం పి ఓ బి నారాయణ, ఏ పి ఎం రాంబాబు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, రైతులు పాల్గొన్నారు.

# కల్లోజిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర






**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టియుడబ్ల్యూజే టిజెఫ్ జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర జ్యోతి సీనియర్ రిపోర్టర్ కల్లోజి శ్రీనివాస్ మాతృ మూర్తి కొద్దిరోజులు క్రితం చనిపోయారు. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కల్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామంలోని శ్రీనివాస్ స్వగృహం లో కల్లోజి శ్రీనివాస్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యుల కు సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూ జే ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, ఇస్మాయిల్,కొట్టి వెంకటేశ్వర్లు,చావల పురుషోత్తం,తరాల రామ్మూర్తి, దామోదర్, రోహిత్,పోలిశెట్టి ఉపేందర్, హరికృష్ణ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన విలీన సభ : టియుసిఐ

## జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీఐసియూ)లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంస్థ ఐఎఫ్టియు విలీన సభ విజయవంతమైందని టియుసిఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి అన్నారు. పట్టణంలోని స్థానిక ఎల్లన్న భవన్లో సోమవారం జరిగిన టి యు సి ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో యాకుబ్ షావలి మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాద్లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలీన సభ అనుకున్న దానికంటే చాలా బాగా జరిగిందని దీంతో నాయకులు సంతృప్తి పడ్డారని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాలైన మణుగూరు, కొత్తగూడెం,పాల్వంచ, ఇల్లందు, బూర్గంపాడు జూలూరుపాడు, గుండాల, ఆళ్లపల్లి, తది తరమండలాల్లో ఈసభ ప్రచారం కోసం పోస్టర్లు కరపత్రాలు వాల్ రైటింగు గ్రూప్ మీటింగు ప్రదర్శనలు విస్తృతంగా జరిగాయని అన్నారు.ఈసభ ప్రచారానికి, విజయవంతానికి, సహకారాన్ని అందించిన వారందరికీ కూడా టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకమిటి, ఇల్లందు ఏరియా కమిటీ, తరఫున అభినందనలు తెలియజేస్తున్నమన్నారు. ఈసమావేశంలో, ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు కునూరి,వీరన్న , సాయి, కార్యదర్శి వేముల గురునాథం, కోశాధికారి శ్రీరామోజి శేషయ్య, బోస్, కొత్తపల్లి రఘు, బోల్ల సీతారాములు, చంటి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ రీజియన్ - 7 అవార్డు సాధించిన అరవపల్లి రాధాకృష్ణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి 106 - ,రీజియన్ - 7 ప్రాంతీయ సదస్సులో ప్రజలకు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను రీజియన్ చైర్మన్ అరవపల్లి రాధాకృష్ణ అవార్డును సొంతం చేసుకున్నారు. స్థానిక కళాసి బస్తి వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం లో ఘనంగా నిర్వహించచారు. ఈ కార్యక్రమంలో రీజియన్ సెవెన్ లోని ఇల్లందు, గుండాల, వైరా, మధిర మరియు ఎర్రుపాలెం లకు సంబంధించిన ఏడు క్లబ్బులు పాల్గొన్నాయి. గత పది నెలలుగా వాసవి క్లబ్బుల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలకు గాను రీజియన్ - 7 చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు ల లో బెస్ట్ క్లబ్, బెస్ట్ బ్యానర్ ప్రజెంటేషన్, బెస్ట్ సర్వీస్ ప్రోగ్రాం, బెస్ట్ స్క్రాప్ బుక్, బెస్ట్ మ్యాన్ మైలేజ్ కేటగిరీలలో క్లబ్బులకు అవార్డులను అందజేశామన్నారు. వివిధ క్లబ్బుల నుండి సుమారు 150 మంది వాసవి క్లబ్ సభ్యులు ఈ ప్రాంతీయ సదస్సుకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ దాచేపల్లి సీతారాం, పరిశీలకులుగా చారుగుళ్ళ శ్రీనివాస్, చిదిరాల లింగయ్య, గౌరిశెట్టి పురుషోత్తం, ధారా నరసింహారావు, గోళ్ళ రాధాకృష్ణ, మాశెట్టి వరప్రసాద్, రీజియన్ చైర్మన్ అర్వపల్లి రాధాకృష్ణ, రీజియన్ సెక్రెటరీ తాటిపల్లి సుబ్బారావు, కాన్ఫరెన్స్ చైర్మన్ కందే రమేష్, ఇల్లందు వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరు సతీష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, రామిడి శంకర్, గందే సురేష్, నాగమళ్ళ జయశంకర్, బోనగిరి రమేష్, మేడా రాకేష్ మరియు ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, మైలవరపు బసవయ్య, నరేంద్రుల అనుబాబు, చందా భద్రం, ఓరుగంటి పవన్, మానాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్సా హెల్ప్ లైన్ నెంబర్ 15100 స్టిక్కర్ ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారు జారీచేసిన హెల్ప్ లైన్ నెంబర్ 15100 ను విస్తృతంగా ప్రజలలో ప్రచారం చేసేందుకు రూపొందించిన స్టిక్కర్లను సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వసంత్ ఆవిష్కరించారు.ఈ స్టిక్కర్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా బస్టాండ్, బస్సులలో,ట్యాక్స్ స్టాండ్లు, హాస్పిటల్, కలెక్టర్ కార్యాలయం,ఎమ్మార్వో ఆఫీస్, బ్యాంకు, జైళ్లు,పోలీస్ స్టేషన్, తదితర రద్దీ ప్రదేశాలలో ప్రదర్శిస్తారని తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, సందేహాలను నివృత్తి చేసుకోవడం కోసం ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

సూర్య

www.suryaa.com

మంగళవారం 22 అక్టోబర్ 2024

# విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**– ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా కళాశాల విద్యార్థుల అభివృద్ధికి లక్ష రూపాయలు డొనేట్ చేస్తాను.**

**–రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక శ్రీ బండి శోభనాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని విద్యార్థులకు యూనిఫామ్ లను ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల ద్వారా అందించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట దయానంద్ మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్నటువంటి పేద విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులు ఉచితంగా అందించేందుకు ఆర్థిక సహకారాన్ని అందించేందుకు ముందుకు వచ్చినటువంటి ఎస్ బి ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సత్తుపల్లి ప్రిన్సిపల్ ఎన్ వెంకటేశ్వరరావు , అధ్యాపకులను , ఖమ్మం జిల్లా జీజేఎల్ఏ అధ్యక్షురాలు అయినటువంటి శ్రీమతి ధారా ప్రమీల ని అభినందించారు. అనంతరం కళాశాలలోని శిథిలావస్థలకు చేరుకున్న క్లాస్ రూమ్స్ పరిశీలించారు, అతి త్వరలో నూతన భవనం ఏర్పాటు చేయటానికి కృషి చేస్తామని, అదే విధంగా ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా కళాశాల విద్యార్థుల అభివృద్ధికి లక్ష రూపాయలు డొనేట్ చేస్తానని ప్రకటించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ మట్ట దయానంద్ కళాశాలకు నూతన భవనం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం , ప్రతిభ చూపినటువంటి విద్యార్థులకు లక్ష రూపాయల పారితోషకాన్ని ప్రకటించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ నాయకులు సొసైటీ వైస్ చైర్మన్ గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా , కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సత్తుపల్లి ప్రిన్సిపల్ శ్రీమతి బి భాగ్యలక్ష్మి తదితరులు, పాల్గొన్నారు.

# లంకా సాగర్ పిహెచ్సికి బెడ్ అందజేత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణీ స్త్రీ ల కోసం బెడ్ ను వితరణగా అందచేశారు. పెనుబల్లి మండలం యడ్లబంజరు గ్రామానికి చెందిన యడ్ల హర్షిత జన్మదినం సందర్భంగా తన తల్లి పద్మశ్రీ జ్ఞాపకార్ధం లంకాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గర్భిణీ స్త్రీలు కోసం ప్రత్యేకంగా రూ.20 వేలు విలువైన బెడ్ ను మెడికల్ ఆఫీసర్ చింతా కిరణ్ కుమార్ కు సోమవారం అందచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతు స్వచ్ఛందంగా ప్రభుత్వ ఆసుపత్రికీ ప్రజలకు ఉపయోగపడే బెడ్ ను అందచేయడం అభినందనియమని ప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తిగా సహాయం అందచేయాలనీ కోరారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను వైద్య సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ డాక్టర్ సౌమ్య, యడ్ల వెంకటేశ్వరావు, యడ్ల నరసింహారావు, బన్నే భద్రయ్య, వనమా సాయి, యడ్ల సుమంత్, రామిశెట్టి మనోహర్ నాయుడు, వైద్య సిబ్బంది హెల్త్ సూపర్వైజర్ బి. నాగేశ్వరరావు, బసిర్ రుద్దీన్, పోలమ్మ, పాషా తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్రమం

**– 15వ బెటాలియన్ ఆధ్వర్యంలో.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ బి. గంగారం సత్తుపల్లి నందు సోమవారం పోలీసు అమర వీరుల దినోత్సవ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి. చటర్జీ పాల్గొని వీధి నిర్వహణలో అశువులుబాసిన వారికి పులమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరము స్మృతి పరేడ్ ద్వారా పోలీసు అమర వీరులకు గౌరవవ ంధనాన్ని సమర్పించారు. కమాండెంట్ మాట్లాడుతూ దేశంలోని వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తు దేశంకోసం, సమాజంకోసం అమరులైన వారి స్మరిస్తూ వారి జ్ఞపికంగా అక్టోబర్–21 నాడు వారికి శ్రద్ధాంజలి ఘటించడం గౌరవ కార్యక్రమము అని వివరించారు. అదేవిదంగా సంఘ విద్రోహులను ఎదుర్కొనేందుకు వారినుండి సమాజాన్ని కాపాడేందుకు పోలీసులు ఎప్పుడు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ యస్.డి.రంగారెడ్డి, ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హెూం గార్డ్స్ మరియు ఎస్ సీ టి పీ ఎస్ పాల్గొని నివాళులు అర్పించినరు.

# ఐద్వా రాష్ట్ర మహాసభలు విజయవంతం




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా తెలంగాణ రాష్ట్ర మహా సభలు అక్టోబర్ 21 నుంచి మూడు రోజుల పాటు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగుతున్న సందర్భంగా వైరా పట్టణ ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో వైరా, సుందరయ్య నగర్, హనుమాన్ బజార్, గండగలపాడు, లాలాపురం , బ్రహ్మణపల్లి నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు, ఈ సందర్భంగా వైరా మాజీ ఎంపీపీ బొంతు సమత, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి తోట కృష్ణవేణి మాట్లాడుతూ సమైక్య ఉద్యమం ద్వారా నే మహిళలు హక్కులు సాధించడం జరిగింది అని అన్నారు, భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో, వైరా పట్టణ ఐద్వా అధ్యక్షురాలు మాడపాటి సుజాత, కంసాని మల్లికంబా, గుమ్మా వెంకట సాయి లక్ష్మి ,వేదగిరి కళావతి మాదినేని రజినీ, బత్తుల ప్రమీల, దేవళ్ళ మంగ, దూద్దుకూరి వీరమ్మ, సీతారామమ్మ, రాచ్చబంట్టి విజయ, చావా కళావతి, తాటి కృష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ లో అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరపాలి

**–పనులు చేయకుండా బిల్లులు పెట్టిప్రజాధనాన్నిలూటీ చేసే ఆలోచనలు విరమించుకోవాలి**



**వైరా.సూర్యమేజర్ న్యూస్:ు–**

వైరా మున్సిపాలిటీ పరిధిలో పనులు చేయకుండా బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేయుటకు ప్రయత్నాలు చేయడం పై సిపిఎం, టిఆర్ఎస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కమీషనర్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించారు, అధికార పార్టీ నేతలు అధికారులను బెదిరించి అక్రమ పద్ధతుల్లో బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేయుటకు ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రజలపై ఇంటి పన్నులు భారం వేసి, మున్సిపాలిటీ అభివృద్ధి నిధులు నుంచి పనలు చేయకుండా, ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం ద్వారా పనులు చేసుకుంటే ఆ పనులు కూడా మున్సిపాలిటీ నిధులు నుంచి డ్రా చేయాలని కమీషనర్ కార్యాలయం లో ప్రయత్నాలు చేస్తున్నారు అని సమాచారం రావడంతో ధర్నా నిర్వహించారు, మున్సిపాలిటీ పరిధిలో అనేక రహదారులు, డ్రైనేజీ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది వాటిని పూర్తి చేయకుండా బిల్లులు పెట్టి ప్రజా ధనాన్ని ఏవిధంగా లూటీ చేస్తారని కమీషనర్ వేణు ను ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, మల్లెంపాటి రామారావు, ఇమ్మడి సుధీర్, దొంతిబోయిన గోపి, గుమ్మా నరిసింహరావు కొంగర సుధాకర్ పైడిపల్లి సాంబశివరావు, కామినేని రవి, యనమద్ది రామకృష్ణ వడ్లమూడి మధు, పల్లె బోయిన వెంకటేశ్వరరావు, వెల్పుల రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి

**–చెక్కుల పంపిణీలో ఉప సర్పంచ్ గోపాలరావు.**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు కొండంత అండగా ఉంటూ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి క్రింద ఆర్థిక సహాయం అందించడం చాలా గొప్ప విషయం అన్నారు. సోమవారం నేరడ గ్రామంలో దూసరి గోపాలరావు నివాసంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన కనకపుడి యశోద కి 45000 వేల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కు మంజూరైన చెక్కును ఆమెకు అందజేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు పెరిక ప్రభాకర్ గుండెపోగు ప్రభాకర్ గొర్రెముచ్చు అంతోని తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా మహాసభలకు తరలివెళ్లిన మహిళలు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్21 )కొత్తగూడెంలో జరుగుతున్న ఐద్వా 4వ రాష్ట్ర మహాసభలకు సోమవారం కారేపల్లి మండలం నుండి మహిళలు తరలి వెళ్ళారు. మహిళలు తలో కొంత పైకం జమ చేసుకోని వాహనాలలో తరలిరారు. వాహన ర్యాలీని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొవటానికి ఐద్వా మహాసభలలో చర్చిటం జరుగుతుందన్నారు. వివక్షత, పని ప్రదేశంలో లైంగిక వేధింపులు నిత్యకృత్యమైనాయన్నారు. దాడులకు దిగిన వారికి శిక్షలు పడటంలో జాప్యంతోనే మరిన్ని దాడులకు మహిళలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ శక్తిని పునరుత్తేజం చేసే దిశగా ఐద్వా రాష్ట్ర మహాసభలు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు సూరబాక ధనమ్మ, నాయకురాళ్లు మేకల స్వరూప, వరలక్ష్మి, మల్లమ్మ తదితరులు ఉన్నారు.

# ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు అక్టోబర్ 30 తుది గడువు......

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిం దని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మం జూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిం దని అన్నారు. ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందే ందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యే ందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదిం చాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# దిశ సమావేశానికి అధికారులు నివేదికలతో సిద్ధం కావాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-నేడు జరగనున్న దిశ కమిటీ సమావేశానికి సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం,సూర్య బ్యూరో అక్టోబర్- 21**



నేడు జరగనున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చిత మైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ, అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, ఖర్చు పెట్టిన నిధులు, చెల్లింపులకు సంబం ధించి నమోదుచేసిన మొత్తం, మిగులు నిధుల వివరాలు చూపాల న్నారు. సంక్షేమం, మౌళిక సదుపాయాల కల్పన, వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, విద్య, వైద్యం తదితర అంశాల వారిగా, కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చా లన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు. తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు, రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం, అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్దిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి...

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి**
**-ప్రణాళికాబద్ధంగా ఓటరు జాబితా సవరణ స్వీప్ కార్యక్రమాల నిర్వహణ**
**-ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు దరఖాస్తుల విచారణ, ఓటర్ జాబితా రూపకల్పనపై జిల్లా కలెక్టర్ లకు విసి ద్వారా సమీక్షించిన సీఈఓ**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఎమ్మెల్సీ స్థానాల ఓటరు నమోదు, దరఖాస్తుల విచారణ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పనపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల విభాగ అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణ -2025 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ, ప్రత్యేక స్వీప్ కార్యక్రమాలు చేపట్టుటకు ప్రణాళికలు తయారు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ అధికారులతో సమన్వయం చేసకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, మార్కెట్ మొదలగు ప్రాంతాలలో ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పిస్తున్నామని, అవసరమైన పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ దరఖాస్తులు సకాలంలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎలెక్షన్ డి.టి. అన్సారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమర్థవంతంగా విధుల నిర్వహణకు క్షేత్ర స్థాయి అనుభవం..

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా ఉద్యమాల జిల్లా అని, చారిత్రకంగా ప్రాముఖ్యం కలిగిన జిల్లా అని అన్నారు. విప్లవ పోరాటాలకు, రాజకీయ చైతన్యానికి ప్రతీక ఖమ్మం జిల్లా అని ఆయన తెలిపారు. షెడ్యూల్ ప్రాంతం, గిరిజన ప్రాంతం కలిగి, సుమారు 27 లక్షల జనాభా కలిగి, భిన్న సంస్కృతుల కలబోత ఖమ్మం జిల్లా అని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇద్దరు కేబినెట్ మంత్రులు జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజలు చైతన్య వంతులని, అభివృద్ధిలో ముందుకు సాగుతున్న జిల్లా అని ఆయన తెలిపారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తు న్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచిం చాలన్నారు. ప్రజ లు ప్రశ్నిస్తు న్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వ హణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు. జిల్లాకు వచ్చిన అధికారులు 4 బృందాలుగా జిల్లాలోని తిరుమ లాయపాలెం, కామేపల్లి, సింగరేణి, ఏన్కూరు మండలాల్లో కేటాయించిన గ్రామాల్లో ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజులపాటు పర్యటించి, క్షేత్రస్థాయిలో ప్రజల స్థితిగతులు, ప్రభుత్వ సంస్థల పనితీరు, ప్రభుత్వ పథకాల లబ్ధి పై పరిశీలిస్తారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ ఆర్ డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర టౌన్ పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ రెహమాన్







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌ను వైరా ఏసీపీ ఏ.ఆర్ రెహమాన్ సోమవారం సందర్శించి తనిఖీ నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీట్స్, హిస్టరీ షీట్స్, సస్పెక్ట్స్ షీట్స్ లిస్టును తనిఖీ చేసి వారిపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గంజాయి రవాణా , పేకాట లాంటి వాటిని నిర్మూలించాలని, దొంగతనాలను అరికట్టాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, కేసులను త్వరితగతిన విచారణ చేపట్టి, నేరస్తులకు తొందరగా శిక్షపడేలా చేసి క్రైమ్ రేటు తగ్గించాలని తగు సూచనలు చేశారు ప్రజా పిర్యాదులో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, సమయ పాలన, నిబద్దత కలిగి ఉండాలన్నారు. బాధితులపై మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు.

# భావి తరాలకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు.....

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే భావితరాల పిల్లలకు మెరుగైన విద్య అందించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన చాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించి విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించి విద్యార్థుల నమోదు పెంచేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో సాధారణ ప్రజల ఆదాయం తక్కువ ఉన్నప్పటికీ పిల్లలను ప్రైవేటు బడులకు పంపడానికి గల కారణాలను పరిశీలించామని, ప్రభుత్వ పాఠశాలలపై పూర్వ నమ్మకం కల్పించే దిశగా జిల్లాలో ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, టీచర్లు బడులకు రాని పిల్లలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తున్నామని, రుతుచక్రం సమయంలో ఆడపిల్లలు పాఠశాలలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నావ ని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల కనీస విద్యా ప్రమాణాలు పరీక్షించి వాటిని క్రమ పద్ధతిలో మెరుగు పర్చేందుకు చర్యలు చేపట్టామని, ప్రభుత్వ టీచర్ల హాజరు ప్రతి రోజూ చెక్ చేస్తున్నామని, తరగతి గదుల్లో పాఠ్యాంశాలు పిల్లలకు అర్థమయ్యేలా బోధించేందుకు బెస్ట్ టీ.ఎల్.ఎం. ను అనుసరిస్తున్నామని, మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో వస్తున్న మార్పులు, కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపేందుకు, పిల్లల చదువులో తల్లి దండ్రులను భాగస్వామ్యం చేసేందుకు ప్రతి నెలా మూడవ శనివారం సమర్థవంతంగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహి స్తున్నామని, ప్రతి రోజూ పిల్లలు పాఠశా లల్లో నేర్చుకున్న విషయాలు, హోం వర్క్ మొదలగు వివరాలు పేరెంట్స్ వాట్సాప్ నెంబర్లకు పంపుతున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం పెంచేందుకు 15 పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతం బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లలకు కంప్యూటర్ విద్య అందడం చాలా సంతోషకరమని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో రెండు పాఠశాలల ల్యాబ్ లను దత్తత తీసుకొవడం వల్ల 800 పైగా విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు.రెండు పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ ఎడ్యుకేషన్, కోడింగ్ బేసిక్స్ వంటివి నేర్పించాలని, పిల్లలతో ఒక ఇంటరాక్టివ్ సెషన్ పెట్టి, పిల్లల్లో ధైర్యం, నమ్మకం నింపాలని, వారికి స్ఫూర్తి ప్రధాతలుగా నిలవాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచ డానికి బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ వేస్తున్న ఈ ముందడుగు రేపటి తరాల పురోగతికి కీలకంగా నిలవనుందని కలెక్టర్ తెలిపారు. లిసమావేశంలో పాల్గొన్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఫౌండర్ కృష్ణ పాడిశెట్టి మాట్లాడుతూ, రాష్ట్ర డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం నిర్వహణకు ప్రణాళికలు రూపొందించామని అన్నారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సంస్థ ద్వారా ఎందరో బాల, బాలికలకు కంప్యూటర్ శిక్షణ అందించామని, పాఠ్యాంశాలు ప్రణాళికల ద్వారా కంప్యూటర్స్ శిక్షణ మాత్రమే కాకుండా సమాజ శ్రేయస్సు, ఆరోగ్య అవగాహన, పర్యావరణ పరిరక్షణ, యోగ వంటి వ్యక్తిత్వ వికాసంతమైన విషయాలను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నేర్పిస్తున్నామని, ఇప్పటికే 15 పాఠశాల ల్లోని 5 వేల మందికి పైగా విద్యార్థుల జీవితాలను వికసింపచేయడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని రెండు ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ లను దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 800 పైగా విద్యార్థులకు సహాయపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులు మాధవి పాడిశెట్టి, మరియెన్ పాలి, వంశీ కంచం, అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి.... జిల్లా కలెక్టర్

**-ముజమ్మిల్ ఖాన్, -సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజవి మ్మల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. కల్లూరు మండలం పేరువం చ గ్రామానికి చెందిన కె. దుర్గ తన భర్త మరణిం చారని, తనకు వితంతువు పెన్షన్ మంజూరు చేయా లని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మండల ఎంపి డిఓకు ఎండార్స్ చేస్తూ, విచారణ చేసి అర్హత మేరకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖ మ్మం నగరపాలక సంస్థ పరిధిలో రామన్నపేట కాలనీ వాసులు 60వ డివిజన్ లో వరదల కారణంగా ఇండ్లు పూర్తిగా మునిగి పోయాయని, సర్వే పూర్తయినప్పటికీ తమకు ప్రభుత్వ సహాయం అందలేదని దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ కు ఎండార్స్ చేస్తూ, చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగర పాలక సంస్థ 37వ డివిజన్ కు చెందిన తలారి సుగుణమ్మ, తన భర్త చనిపోయారని తనకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతినెల 35 కిలోల బియ్యం వచ్చే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని, పరిశీలించి తగుచర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు మెరుగైన జీవనం పొందేందుకు తోడ్పాటు అందిస్తాం.....

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-డ్రైవర్లకు 5 లక్షల భీమా కల్పించేందుకు చర్యలు**

**-ఆటో యూనియన్ నాయకులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం నగరంలోని ఆటో డ్రైవర్లు మెరుగైన జీవనం పొందేందుకు ప్రభుత్వం తరపున అవసరమైన తోడ్పాటు అందించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో యూనియన్ నాయకులతో, ఆటో డ్రైవర్ల ఆరోగ్యం, ఇన్స్యూరెన్స్, అడ్డాల వద్ద సౌకర్యాలు, ఇతర సమస్యలు, అంశాలపై అడిగి తెలుసుకున్నారు.అక్టోబర్ 15న బస్టాండ్ కూడలి ప్రాంతంలో ఆటో డ్రైవర్లను జిల్లా కలెక్టర్ కలిసి వివరాలు తెలుసుకొని ఆటో యూనియన్ నాయకులను పిలిచి చర్చిస్తానని తెలిపిన విషయం విధితమే. దీని ప్రకారం సోమవారం కలెక్టరేట్ లో సమావేశమైన ఆటో యూనియన్ నాయకులు జిల్లా కలెక్టర్ కు తమ సమస్యలను తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పోరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, వాటి నిర్వహణ బాధ్యతలు యూనియన్లు స్వీకరించాలని తెలిపారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలో ఆటో డ్రైవర్లు అందరికీ 5 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని, డ్రైవర్ మరణించినా, ప్రమాదం బారిన పడిన, వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీని కోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500 రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటో డ్రైవర్ కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. భీమా చేయడంతో పాటు ప్రతి సంవత్సరం వాయిదా సకాలంలో చెల్లించడం కీలకమని, డ్రైవర్లు 500 రూపాయల భీమా తప్పనిసరిగా చెల్లించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, దీనిపై డ్రైవర్లతో చర్చించి ఆటో డ్రైవర్ సంఘాలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి, వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయ నిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. .ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దతున్నామని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వ యం చేసుకుంటూ రాబోయే రోజులలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామని, ఆటో డ్రైవర్లలో అర్హులకు రేషన్ కార్డు జారీ చేసేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఐ.ఎన్.టి. యు.సి. జిల్లా అధ్యక్షులు ఎన్. నరేష్ మోహన్, సి.ఐ.టి.యు. ప్రతినిధి జిల్లా ఉపేందర్, ఐ.ఎఫ్.టి.యు. ప్రతినిధి శ్రీను, ఏఐటీయూసీ ప్రతినిధి మోహన్ రావు, పాల్వంచ కృష్ణ, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఏకరూప దుస్తుల పంపిణీ



**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:–** మండల పరిధిలోని బనిగండ్లపాడు బీసీ కాలనీ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం చే పంపిణి చేయబడిన ఏకరూప రెండవ విడత దుస్తులను సోమవారం మాజీ సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, పెదగోపవరం సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, అంకమ్మ తల్లీ ఆలయ పూజారి వేమిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన ఉపా ధ్యాయులు గురునాథరెడ్డి చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నప్ప,పొదిలి. సాంబశివరావు, వాలంటీర్లు లక్ష్మి, రాజేశ్వరి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ అథ్లెటిక్స్ క్రాస్ కంట్రీ పోటీలో ప్రియదర్శిని విద్యార్థికి మొదటి స్థానం



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్ల విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీ.జీ కళాశాలకు చెందిన బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసారు. ఈ సందర్భంగా అఖిల్‌ను సోమ వారం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిం ావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) – మండలపరిధిలో చాతకొండలోని 6వ బెటాలియన్ లో అదనపు కమాండెంట్ ఏ.అంజయ్య ఆధ్వర్యంలో పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, అమర వీరుల స్థూపానికి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం అదనపు కమాండెంట్ మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో రాత్రి ,పగలు శ్రమించి వారి జీవితాలను త్యాగం చేసి సంఘ విద్రోహమూ చేతులలో వీర మరణం పొందిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ను జరుపుకుంటున్నామన్నారు. అలాగే ఈ సంవత్సరం వీర మరణం పొందిన వారి పేర్లను చదివి గుర్తు చేసుకొని అమర వీరుల స్తూపానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ ఎమ్ .డి రషిద్, ఆర్.ఐలు రామ సత్యనారాయణ, రామ్ బ్రహ్మం ,జి.వి రామారావు ,శ్యాం ప్రసాద్, ఆర్ఎస్ఐలు , బెటాలియన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాక్షికంగా బిల్డింగ్‌ను కూల్చిన కేఎంసి అధికారులు




ఖమ్మం (సూర్య బ్యూరో): ఖమ్మం నగరంలోని 34 వ డివిజన్ లో ఉన్న గోళ్లపాడు బఫర్ జోన్ లో మల్లంపూడి సతీష్ అనుమతి లేకుండా నిర్మించిన ఇంటిని కేఎంసి అధికారులు సోమవారం జేసిబి సహాయంతో పాక్షికంగా కూల్చివేశారు .బిల్డింగ్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కేఎంసి అధికారులు నోటీసులు జారీ చేసినప్పటికీ,బేఖాతర్ చేయడంతో కూల్చివేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మిగతా బిల్డింగ్ ను కూల్చివేయలని ఓనర్ కు నిర్దిష్ట సమయంకు ఆదేశాలు ఇచ్చారు.

# తక్షణమే పోస్టుమార్టం గదిని ప్రారంభించాలి

### –సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ




చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండల కేంద్రంలో పోస్ట్ మార్టం గదిని తక్షణమే ప్రారంభించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండా చరణ్ డిమాండ్ చేశారు. సోమవారం చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న పోస్టుమార్టం గది వద్ద పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ ప్రజా పోరాటాల ఫలితంగా ప్రభుత్వం మండలానికి శవ పరీక్షా కేంద్రాన్ని నిర్మించిందని అన్నారు. నిర్మాణ పనులు పూర్తయి ఆరునెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. ఈ కారణం వల్ల ప్రమాదాలలో, ఇతరత్రా కారణాల వల్ల చనిపోయిన వారి మృతదేహాలకు శవ పరీక్ష నిర్వహించాలంటే సుమారు 50 కిలోమీటర్ల దూరంలోని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. ఈ కారణం వల్ల మృతుల కుటుంబీకులు, బంధువులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. గత వారం మండల పరిధిలోని సుబ్బంపేట గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మైనర్ బాలురు మృతి చెందిన ఘటనలో కూడా మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించేందుకు చర్ల వైద్యులు నిరాకరించడంతో భద్రాచలం తీసుకు వెళ్ళారని అన్నారు. పోస్టుమార్టం నిర్వహించేందుకు మృతదేహాలను భద్రాచలం తీసుకువెళ్ళడం పోలీస్ యంత్రాంగానికి కూడా ఎంతో సమస్యగా పరిణమిస్తుందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు పరిస్థితిని అర్థం చేసుకొని మండల కేంద్రంలో పోస్టుమార్టం గదిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మండల ప్రజానీకాన్ని ఐక్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్, మండల నాయకులు చెన్నం మోహన్, నరసింహ, రేగా ఆంధ్రయ్య, గౌర్ల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆసర్ ఖానా మాలిక్ పసుపులేటి నరేందర్ మృతి





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక జగదాంబ సెంటర్, సీతారామ టాకీస్ వెనకాల గల కొడి పీర్ల ఆస్ర ఖానా మాలిక్ పసుపులేటి నరేందర్ సోమవారం ఉదయం హైదరాబాదులో లో మృతి చెందారు. కొడి పీరీల మొహరం పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్న అనంతరం నిర్వాహక బృందంతో పాటు కాజీపేట సమీపంలోని బిజ్ గిరి దర్గాకు వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఆస్ర ఖానా సభ్యులతో కలిసి కాజీపేట కు వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజల జరిపిన అనంతరం ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయిన నరేందర్ ను హన్మకొండ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అనంతరం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ కు తరలించగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన నరేందర్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. గత 150 సంవత్సరాలుగా ఇల్లందు పట్టణంలో కొడి పీర్ల వేడుకలను ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇల్లందు మండలమే కాకుండా ఇతర ప్రాంతాల నుండి ఈ వేడుకలకు హాజరయ్యే భక్తులు తాము కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని చెబుతుంటారు. ఈ విధంగా పట్టణంలో సుపరిచితుడైన నరేందర్ మృతి వార్త తెలవగానే ప్రముఖులు సందర్శించి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## కూసుమంచి మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన

### –జిల్లా విద్యాశాఖ అధికారి రవికుమార్, మండల విద్యాశాఖాధికారి







కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... మండలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కూసుమంచి, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, గొర్రిలపాడు తండా మరియు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, పెరికె సింగారం లను మండల విద్యాశాఖాధికారి రాయల వీరాస్వామి తో కలసి సందర్శించారు. ఆయా పాఠశాలల్లో జరుగుతున్న సమ్మేటివ్ అస్సెస్మెంట్ 1 నిర్వహణతీరును పరిశీలించారు. పరీక్ష ముగిసిన తరువాత విద్యార్థులను పాఠశాలలోనే వుంచి మరుసటి పరీక్షకు సంబంధించిన సబ్జెక్టు యందు సిద్ధముచేయాలని కోరినారు. సమాధానపాత్రములను నిర్దేశించిన సమయంలోపు మూల్యాంకనం చేసి మార్కులను ఆన్లైన్ యందు మరియు రికార్డ్స్ లోను నమోదుచేయవలెనని పరీక్షలో విద్యార్థుల ప్రదర్శన ఆధారముగా విద్యార్థుల స్థాయిని అంచనావేసి తదనుగుణంగా వెనుకబడిన విద్యార్థుల ప్రగతికి పాఠశాలస్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొనవలెనని సూచించారు. వివిధ విషయములలో విద్యార్థుల ప్రగతిని, నోట్ పుస్తకములను, అభ్యాస పుస్తకములను పరిశీలించారు. విద్యార్థుల కొరకై సిద్ధముచేయబడుతున్న మధ్యాహ్న భోజనమును తనిఖీచేసి సంతృప్తిని వ్యక్తము చేసినారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసుల అమవీరుల త్యాగాలు మరువలేం

### – సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ పోలీసుల అమంవీరుల త్యాగాలు మరవలేనివి అని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ సూచించారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సంరక్షణ కోసం అమరులైన పోలీసుల త్యాగాలు చరిత్రలో నిలిచిపోతాయని అన్నారు. వారి ఆశయ సాధనాల కోసం భాధ్యతయుతంగా ముందుకు సాగుతామని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్కానిస్టేబుల్స్ లక్ష్మి, భాసిం,సీతారాములు, కానిస్టేబుల్స్ ముడుసు రామకృష్ణ,రాజేష్,భూక్యా హరి,సైదులు,హెూంగార్డ్స్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ అభివృద్ధికి పూర్తి సహకారమందిస్తా

**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి,-క్యాంటీన్ ఏర్పాటుకు అభయం**

**-స్టేషన్ ప్రాంగణమంతా కలియతిరిగి నూతన నిర్మాణ పనుల పరిశీలన**

**-అదనపు పార్కింగ్ స్థలం కోసం కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తానని, కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన రైల్వే స్టేషన్ను సందర్శించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్క లేటర్, ఎలివేటర్, ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని పరిశీలించారు. రెండు ప్లాట్ ఫాంలపై కలియతిరిగి వసతులు పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలు, లోటుపాట్లపై ఆరా తీశారు. పనులు నాణ్యతగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధి కారులకు సూచించారు. కొత్తగా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రయాణికుల, అధికారుల వాహనాల పార్కింగ్ సమస్య తెలుసు కున్న ఎంపీ స్పందిస్తూ..స్టేషన్ సమీపంలో ఉన్న స్థలాన్ని కేటాయించేలా కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్తానని అభయమిచ్చారు. అలాగే ప్రయాణికుల ప్రయివేట్ పార్కింగ్ కేంద్రాన్ని సందర్శించి.. టోకెన్ ధరలు తెలుసుకున్నారు. ప్రయాణికుల సౌకర్యార్ధం అధిక రుసుమును తగ్గిం చేలా రైల్వే జీఎంతో మాట్లాడుతానని తెలిపారు. స్టూడెంట్స్.. ఫెసిలిటీస్ కైసే హైరైల్వే స్టేషన్ మొదటి ప్లాట్ ఫాం పై..పదుల సంఖ్యలో లగేజీల్తో ఎదురుచూస్తున్న విద్యార్థుల వద్దకు వెళ్లి ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పలకరించారు. తాము పశ్చిమబెంగాల్ రాష్ట్రం నుంచి వచ్చినట్లు వారంతా తెలిపారు. కైసే హెూ.. అచ్చే హెూ. యహాపర్ సహులతే కైసే హై( ఇక్కడ సౌకర్యాలు బావునాయా) అంటూ..ఆరా తీశారు. మానవత్వం చాటిన ఎంపీ..ఖమ్మం రైల్వే స్టేషన్ రెండో ప్లాట్ ఫాం పై ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించి వస్తుండగా అప్పటికే ప్రమాద వశాత్తు పట్టాలాపై పడిపోయిన మహిళా ప్రయాణి కురాలిని ప్లాట్ ఫాం పైకి చేర్చగా.. ఎంపీ హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. జనగాం జిల్లా నవాబ్ పేటకు చెందిన నాగమణి అనే ఈమెకు ప్రాథమిక చికిత్స చేయించి ఆస్పత్రికి తరలించాలని అధికారులకు సూచించారు. అలాగే జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపరింటె%శీ%డెంట్ తో ఫోన్లో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో.. కా%శీ%గ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు ఎండి. ముస్తఫా, నాయకులు మిక్కిలినేని నరేందర్, అనంత రెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పాపా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

---

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోనే ఆదాయ వ్యయాల నియంత్రణ..

**-2006సంవత్సరంలో8ఎకరాల20 కుంటల భూమి ఎండోమెంట్కు బదిలీ..**

**-ఎలాంటి అనుమనాలక తావు లేదు**

**-తప్పుడు ప్రచారాలపై తీవ్రఖండన**

**-ముగిసిన జాతర ఆదాయం లెక్కింపు**

**-ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్21) మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కోట మైసమ్మ తల్లి దేవాలయానికి సంబంధించి 2006 సంవత్సరంలో8ఎకరాల20 కుంటల భూమిని ఎండోమెంట్కు బదిలీ చేశామని దేవాదాయ శాఖ పరివేక్షణలోని ఆదాయ వ్యయాల నియంత్రణ ఉంటుందని ఎలాంటి అపోహలకు తావు లేదని తప్పుడు ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు అన్నారు కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ చట్టం గురించి ఆస్తులపై సరైన సమాచారం తెలుసుకోకుండా కొంతమంది చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఆక్షేపిస్తున్నట్టు తెలిపారు ఎండోమెంట్ సిబ్బంది మండల అధికారులు గ్రామ సర్పంచ్ పెద్దల సమక్షంలోనే8ఎకరాలు 20 గుంటలు ఆలయ ప్రాంగణం తో సహా అప్పగించినట్లు తెలిపారు.దసరా మిగతా సమయంలో సందర్భంగా దుకాణాల వేలం పాటలు వాహన పూజలు మొత్తం దేవస్థానానికి చెందుతుందని తెలిపారు. వీటి ద్వారా సమకూరి పైకం పూర్తిగా బ్యాంకు లోనే జమ చేయడం జరుగుతుందన్నారు ఆదాయ వేయాలకు సంబంధించి దేవాదాయ శాఖ ఈవో పర్యవేక్షణలోనే ఉంటుందన్నారు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ అనుమతితోనే జమ ఖర్చులు నిర్వహిస్తారన్నారు ఎండోమెంట్ ఈఓకే వీటిపై పూర్తి అధికారాలు ఉంటాయన్నారు చైర్మన్ అయినా స్వతహాగా ఎలాంటి అధికారాలు ఉండవని తెలిపారు దేవస్థానానికి అప్పగించిన స్థలంలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న వివిధ సత్రాలు కళ్యాణ మండపం ఫంక్షన్ హాలు ద్వారా వచ్చే ఆదాయం సంబంధిత బ్యాంకులో ఈవో చే డిపాజిట్ చేయబడుతుందన్నారు అదేవిధంగా వివిధ కిరాయిల ద్వారా గత సంవత్సరం 4,లక్షల 58 వేల 200 రూపాయలు రాగా ఈ సంవత్సరం నాలుగు లక్షల 75 వేల 900 రూపాయలు వచ్చినట్లు తెలిపారు దేవాలయ స్థలంలో నిలిపిన వాహనాల పూజల ద్వారా గత సంవత్సరం మూడు లక్షల 60 వేల ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ సంవత్సరం మూడు లక్షల 74 వేల ఒక వంద రూపాయలు రాగా బ్యాంకు లోనే జమ చేసినట్టు తెలిపారు ఆలయ పరిసరాల్లో సత్రాలు ఫంక్షన్ ద్వారా ఫంక్షన్ హాల్ ద్వారా గత సంవత్సరం మూడు లక్షల 15 వేల 300 రూపాయలు జమ కాగా ఈ సంవత్సరం ఆరు నెలల వ్యవధిలో ఒక లక్ష 81 వేల 800 రూపాయలు బ్యాంకులో జమ చేసినట్టు తెలిపారు. ట్రస్ట్ చైర్మన్ కు ఆదాయ వ్యయాలకు సంబంధించి ఎటువంటి లావాదేవీలు చేసే అధికారం ఉండదన్నారు.ఆలయ బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులు నియమించుటకు 30 బై 87 ద్వారానే చట్ట ప్రకారం నియామకం జరుగుతుందని తెలిపారు ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తమ వంతు సహకారం పూర్తిగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎండోమెంట్ ఈవో కొండ కింది వేణుగోపాలచార్యులు జూనియర్ అసిస్టెంట్ లలిత్ సాయి తదితరులు పాల్గొన్నారు.ముగిసిన జాతర ఆదాయ లెక్కింపు మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి గ్రామంలో కొలువై ఉన్న కూటమైసమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దసరా సందర్భంగా నిర్వహించే జాతర సోమవారంతో ముగిసింది.దీనికి సంబంధించిన రెండవ దఫా హుండీలు ఇతర ఆదాయాలను ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు,దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి కొండ కింది వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.గత సంవత్సరం జాతర ఆదాయం 26,26,737 రూపాయలు రాగా ఈ సంవత్సరం 27,17,949 రూపాయలు సమకూరింది. వేలం హక్కుల ద్వారా ఆదాయం తగ్గగా ఇతర ఆదాయాలు స్వల్పంగా పెరగడంతో మొత్తంగా ఈ సంవత్సరం జాతర ఆదాయం 91,212 రూపాయలు పెరిగినట్లు పేర్కొన్నారు.

---

# తెలంగాణను అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ దే

**-అధికారంను అనుభవించి...రాష్ట్రాని గాలికొదిలేశారు**

**-వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ను అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ కు దక్కుతుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమాఎేశంలో ఆయన మాట్ల్లాడుతూ... తెలంగాణ సెంట్మెంట్ ను అడ్డుపె ట్టుకుని అధికారంలోకి వచ్చిన 10 ఏళ్ల అధికారంను అనుభవించి రాష్ట్రం ను గాలికొ దిలేశారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.6 వేల కోట్లు వడ్డీలు చెల్లిస్తున్నట్లు తెలిపారు .పదేళ్ల పాలనలో నిరుద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.వారి పై కపట ప్రేమ చూపిస్తుందని అన్నారు. దళితబంధు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి.మూడు ఎకరాల పంపిణీ హామీలు ఏమీ చేశారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపె డుతున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు,బ ద్రయ్య, వెంకన్న,రాయపూడి నవీన్, నల్లని మల్లికార్జునరావు,గుండా బ్రహ్మం, లక్కు ఏడుకొండలు వేగినాటి లక్ష్మీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం రామచంద్రపురం సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు. పి.కోటేశ్వరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు దంపతులను ఘనంగా సన్మానించారు.

# పేద విద్యార్థికి చేయూత!





**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

యునైటెడ్ కింగ్ డమ్ గోర్ బంజార్ అసోషియేషన్ వారి ఆద్వర్యంలో గుగులోత్ హరికిషన్ తండ్రికిషన్, వెంకిట్యతండ, కారేపల్లి మం? ఉన్నత చదువుకై లండన్ వెళ్ళి, అక్కడ చదువు -కొవటానికి ఆర్థిక ఇబ్బందులతో తిరిగి తన స్వగాముని కి వచ్చి ఆర్థిక ఇబ్బంది పడుతుండగాఅదే విధంగా తన తల్లీ ఆరోగ్యం బాగా లేనందున హాస్పిటల్ ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసు కొని యూకేజీ జి ఏ బి వారి ఆద్వర్యంలో కామేపల్లి ఎస్సై సాయి కుమార్ గారి చేతుల మీదుగా వారికి 40, 000 రూ" చెక్ అందిలచడం జరిగింది. చెక్ అందుకున్న హరికిషన్ యూకే జిఏబి వారికి కృతజ్ఞతలు తెలియపరిచినాడు. ఇట్టి కార్యంగ్రామంలో కామేపల్లి ఎస్సై సాయి కుమారు తో పాటు కానిస్టేబుల్ గుగులోత రమేష్, దరావత అంజయ్య సీతారాములు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెపాటి కిషోర్‌కు శాలువాలతో సత్కారం

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**

**అక్టోబర్ 22 :**



మండల పరిధి పోచవరం గ్రామానికి చెందిన దానిలో భాగంగా జిల్లాలో 61వ ర్యాంకు సాధించగా వారిని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తన నివాస గృహము పోచవరం గ్రామానికి వెళ్లి గొర్రెపాటి కిషోర్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు అందులో బాగంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషోర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సన్మానం చేసిన వారిలో ప్రముఖులు సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల ప్రధాన అనుచరులు ఏనుగు సత్యంబాబు మద్దినేని శ్రీను కే వీ ఆర్ పోట్రు శ్రీను పెద్ద కోరుకొండి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు పోచవరం గ్రామ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవభత్తిని కృష్ణకుమారి, దేవభత్తిని మల్లికార్జున్ రావు దేవభత్తిని విష్ణువర్ధన్రావు గొర్రెపాటి వేణు గొర్రెపాటి వెంకటేశ్వరరావు గొర్రెపాటి సుశీల గొర్రెపాటి వంశీ నందూరు దాసు నందూరు ఏసోబు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22 అక్టోబర్ 2024

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా పసుపులేటి నియామకం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):-**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా, అధ్యక్షులుగా పసుపులేటి నాసరయ్య నియామకం .జరిగింది.ఖమ్మం జిల్లాలో టి.ఆర్.ఎస్ 2001లో ఉద్యమంలో పాల్గోని పనిచేసినందుకు కె.సి.ఆర్ ఖమ్మం జిల్లా మొట్టమెదటి అధ్యక్షులుగా నాసరయ్యను నియమి ంచినారు. తరువాత 2005 సంవత్సరం లో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నియమించినారు. ఖమ్మం జిల్లాలో టి.ఆర్.ఎస్ ప్రభావం లేనప్పుడు ఎంతో కష్టపడి పనిచేసి జిల్లా కమిటిని, మండలం కమీటీలను ఏర్పాటు చేసిన ఉద్యమ చరిత్రను చూచి ఉమ్మడి ఖమ్మం జిల్లాను ఉధ్యమ కారులఫోరం జిల్లా అధ్యక్షులుగా పసుపు లేటిని నియమించారు.

ఈ నియామకం పట్ల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిమ శ్రీనివాస్ నూతనంగా రాష్ట్ర ఉద్యమకారలకు ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి. కృష్ణారావు కు తెలంగాణ ఉద్యమాభినందనములు తెలిపారు.రాష్ట్ర పార్టీ ఆదేశా నుసారం డాక్టర్ చిమ శ్రీనివాస్, డాక్టర్ కె.వి క్రిష్ణారావు సలహాలతో తనకు ఇచ్చిన భాధ్యతను జిల్లా ఉద్యమకారల ఫోరంను పనిచేసి బలోపేతం చేయడానికి నిస్వార్ధంగా పనిచేస్తానని తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఉద్యమకారులను, అన్ని వర్గాల ఉద్యమకారులను కలుపుకొని, ఉద్యమాన్ని బలోపేతం చేసి, జిల్లా కమిటిని, మండల కమీటీలను, నియోజకవర్గ, పార్లమెంట్, గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని, అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు ఉద్యమకారలకు మానిఫేస్టో వారు ప్రకటన చేసిన ప్రతి ఉద్యమకారునికి ఇంటి స్థలం 250 గజాల ఇంటి నిర్మాణము ఆర్ధిక సహాయం, పెన్షన్, సంక్షేమ బోర్డు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యకార్డు, సంక్షేమ పథకములు సాధించుటకు అందరం కలిసి ఉద్యమం చేసి సాధించుకుంటామని తెలిపారు.

# పంట నష్టపరిహారం అర్హులందరికీ ఇవ్వాలి

## -సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని కొద్దిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు అందించి చేతులు దులుపుకుంటే రైతులందరికీ పంట నష్టపరిహారం అందినట్టు కాదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు. స్థానిక బోడెపూడి భవన్ నందు సోమవారం సిపిఎం మధిర మండల కమిటీ సమావేశం ఓట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి సిపిఎం జిల్లా నాయకులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర అందక రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఈ సమయంలో ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి రైతులను కూలీలను అధిక ధరలతో దోచుకోవడం దుర్మార్గం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శ్రీల నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు నాయుడు వడ్రానపు మధు శ్రీరాములు వీరాచారి చేయకండి వెంకాయమ్మ షేక్ వద్దండు సాహెబ్ బాజినేని వెంకట నరసయ్య మరియు ఇతర పార్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేరుకు పోతున్న చెత్త కదలని మురుగు

## -సమస్యల వలయం లో బోడియాతండా
## -పూడిక తీయరు, దోమల మందు కొట్టారు
## -పూడిక తీసి బ్లీచింగ్ చల్లరు.

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

మండలంలోని బోడియాతండా గ్రామ పంచాయతీ లో సైడ్ కాలువల్లో చెత్త, రాళ్లు, ప్లాస్టిక్ కవర్లు విపరీతమైన చెత్త చెదారం తో నిండి పోయి తీవ్ర వాసన వెదజల్లుతుంది, గ్రామ పంచాయతీ సిబ్బంది శుభ్రం చేయడం లేదు రోజు రోజుకి చెత్త పెరగడతో సైడ్ డ్రైనేజీ ఫుల్ అవుతుంది, చిన్న పిల్లలు అటుగా వెళ్తే కాలువ లో పడే ప్రమాదం కూడా ఉంది,అంతే కాకుండా ఆ కాలువలు 30,సంవత్సరాలకాల%శీ%లో కట్టించినవి కాబట్టి వాటిని శుభ్రం చేయడం గ్రామ పంచాయతీ సిబ్బంది కి శుభ్రం చేయడం కష్టంగ మారింది, అదే విదంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడినప్పుడు కొత్త గ్రామ పంచాయతీ లు ఏర్పాటాయి గ్రామానికో శాస్మన వాటిక డంపింగ్ యార్డ్ చెత్త చెదారం కోసం ఏర్పాటు చేశారు. కొంతకాలంగా రహదారి ఉండేది,ఈ మధ్యనే ఒక రైతు తన వ్యవసాయ క్షేత్రనికి పోవడానికి దారి లేదు అనీ ఆ రైతు శస్మాన వాటికకు కూడా పోకూడదు అనీ జేసీబీ ద్వారా గుంటలు తోవాడు పోవడానికి దారి లేదు, ఇంట్లో ఉన్న చెత్త అంతా గ్రామాలలో బాజార్ల మీద కు కవర్ లు గాలికి పంట పొలాల కు కొట్టుకు పోతున్నవి చెత్త తీసుకుపోవడానికి ట్రాక్టర్ కూడా రావడం లేదు, సైడ్ డ్రైనేజీ కొత్తవి శాంక్షన్ అయినా నిర్మాణ%శీ% చేయడం లేదు, సీసీ రోడ్స్ శాంక్షన్ అయినా వేయటం లేదు,గ్రామ పంచాయతీ బిల్డింగ్ శాంక్షన్ అయినా నిర్మించడం లేదు అద్దె భవనం లో పంచాయతీ కొనసాగుతుంది,గ్రామ





పంచాయతీ స్థలం దూరంగా ఉండటం తో ప్రజలకు అందుబాటులో ఉండాలని స్థలము కోసం దాతలు ముందుకు రావాలని ఆ గ్రామ ప్రజలు కోరుతున్నారు.అదే విదంగా మంచి నీళ్లు త్రాగటానికి ఒకటే బోరింగ్ తండా మొత్తం ఉదయాన్నే లేచి పనులు మానుకొని బింద్యలు, ప్లాస్టిక్ క్యాన్ తో తీసుకు పోతారు మంత్రి గారి సహాయర్థం ఒక బోరు వేయించగలరని కోరుకుంటూన్నాము, మిషన్ భగీరథ నీళ్లు వాడుకోటానికి వస్తున్నాయి ఈ విషయం పై గ్రామ సెక్రటరీ ద్రుష్టి పెట్టి పై అధికారులకు చెప్పి సమస్య ను త్వరగా తిరిపోయేలాగా చూడాలి ,మరియు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మంత్రి అయినా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి మా గ్రామాన్ని అభివృద్ధి పథ%శీ% వైపు నడిపిస్తారు అనీ కోరుకుంటూన్నాము.

# పద్నాలుగు కేంద్రాల ద్వారా వడ్లు కొనుగోలు.... ఏఓ బాలాజీ

## -తేమశాతం 17కి దిగువ ఉండాలి ....

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**




సన్న వడ్లును ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయుటకు 14 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవయాధికారి డి.బాలాజీ తెలిపారు.ఎంపీడీఓ రోజరాణి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంజూరు చేసిన 14 కేంద్రాల నిర్వహిల కు అవగాహన కల్పించారు.సన్న వడ్లకు 500 బొనస్ ప్రకటించటంతో 90శాతం మంది రైతులు సన్నల వడ్లు పండి0చారని ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలను పాటించి తేమ శాతం 17 కి మించకుండా చూడాలని, వడ్లల్లో మట్టి పెళ్ళలు,తాలు వడ్లు,చెత్త చెదారం లేకుండా చూడాలని నిర్వహులకు సూచించారు.ే కటాయి ంచిన 14 కొనుగోలు కేంద్రాల్లో 11ఐ కె పి కి,2 పిఎసిఎస్ గోపవరం సొసైటీ కి, 1కేంద్రాన్ని డి సి ఎం ఎస్ శాఖలకు కేటాయించారని తెలిపారు.కొనుగోలు కేంద్రాలు నిర్వహులు తప్పని సరిగా నిబంధ నలను పాటించాలని రైతులకు కూడా పంట గ్రేడింగ్ పై అవగాహన చేయాలన్నారు.ఈ (ట్రైనింగ్)అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, ఏ ఈ రాయల .సురేష్,ఎంఈ ఓ అబ్రహం,ఏపిఎం, ఐ కె పి ఇంచర్జీలుపాల్గొన్నారు.

# ఎం ఎల్.ఏ కు కృతజ్ఞతలు తెలిపిన ఐ.ఎన్.టి.యు.సి నాయకులు..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక సత్తుపల్లి పట్టణంలోని జవహర్ నగర్ నుండి సింగరేణి పి.వి.ఎన్ కాలనీ కెనాల్ వద్ద రోడ్డు మరియు తామర చెరువు నుండి కాకర్లపల్లి కి వెళ్లే దారి వరకు అప్రోచ్ రోడ్ నిర్మాణం గురించి స్థానిక కాలనీ వాసులు ,సింగరేణి ఉద్యోగుల అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయా నంద్, రాష్ట్ర నాయకులు దయానంద్ విజయ్ కుమార్ సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే రోడ్డు మార్గం నిర్మించుటకు కృషి చేసినందుకు స్థానిక కాలనీ వాసులు , సింగరేణి కుటుంబ సభ్యుల తరఫున , ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ తరఫున కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ , ఐఎన్టీయూసీ సీనియర్ నాయకులు చెన్నకేశవరావు , రామారావు ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , ఐవీ రెడ్డి , సురేష్ , రషీద్ , తిరుమల రావు , రమేష్ , సుందర్ , రవిబాబు , మున్వర్ ఖాన్ , మాటేటి రమేష్ , అన్వర్ జానీ , నరేందర్ , పొట్టి కిరణ్ , కొమురయ్య , నాగేందర్ , మోసిన్ , చెరుకు రాజు , సుదర్శన్ , దాసరి శ్రీనివాస్ , శ్రీధర్ , రాజేందర్ ,లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**



ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9:30 గంటల నుంచి నగరంలోని గట్టయ సెంటర్ వద్ద గల క్యాంప్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. అనంతరం ఉదయం 10:30 గంటలకు జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని పరిశీలించి.. అందుబాటులో ఉన్న మెరుగైన వైద్యసేవలు, ఇంకా కావాల్సిన సౌకర్యాల కోసం వివరాలు తెలుసుకుంటారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ, ప్రయివేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు కలెక్టరేట్ లో జరిగే దిశా సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి హాజరవుతారు.

# సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి..

### -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
### -పత్తి పంట ఆర బెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకుని రావాలి
### -పత్తి రైతుకు మద్దతు ధర లభించేలా పటిష్ట చర్యలు
### -గుర్రాలపాడులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల









ఖమ్మం (సూర్య బ్యూరో)

:రైతులు సాంప్రదాయక పంటల పైనే కాకుండా లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమ వారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడులో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, వాతావరణ సమస్యల కారణంగా పంటలలో తేమ ఉంటుందని, రైతులు ఓపికగా పంట ఆర బెట్టుకొని, తేమ శాతం 8 నుంచి 12 మధ్యలో ఉండేలా చూసుకోవాలని, అప్పుడే మనకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రైవేటు వ్యాపారుల దగ్గర ఉన్న తూకం నాణ్యతను తూనికలు, కొలతల అధికారులు ఎప్పటి కప్పుడు పరిశీలించాలని అన్నారు. అధిక వర్షాలు పడటంతో దిగుబడి తగ్గిపోవడం వంటి కారణాల వల్ల రైతులు కష్టాలలో ఉన్నారని, ప్రభుత్వం సిసిఐ ను అప్రమత్తం చేస్తూ రాష్ట్రంలో 44 లక్షల ఎకల విస్తీర్ణంలో పండిన పత్తి పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. సీసీఐ అధికారులు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులను సమన్వయం చేస్తూ రైతులకు పత్తి పంటకు మద్దతు ధర లభించేలా చర్యలు చేపట్టాలని, ప్రైవేట్ వ్యాపారులు మద్దతు ధర కంటే అధికంగా చెల్లిస్తేనే రైతులు పంట అమ్మాలని, ఇంటి దగ్గరే రైతులు పత్తి పంట ఆర బెట్టుకొని తీసుకుని రావాలని అన్నారు. పత్తి , మిర్చి పంటలు పండించే రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు దిశగా దృష్టి సారించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు, మార్కెటింగ్ సమస్యలు ఆయిల్ పామ్ పంటకు ఉండవని అన్నారు. సాంప్రదాయ వ్యవసాయం చేసి నష్టపోయే కంటే లాభదాయక పంటలు, ఒకే భూమిలో రెండు, మూడు పంటలు పండించే దిశగా రైతులు ప్రయాణించాలని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, సోయాబీన్, పెసర్లు, కందులు, మొక్క జొన్నలు వంటి పంటలు కొనుగోలుకు చర్యలు తీసుకు ంటున్నామని, రైతులకు మద్దతు ధర పొందే అంశంలో ఏదైనా ఇబ్బం దులు ఎదురైతే వెంటనే ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ వంటి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లాలని మంత్రి అన్నారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ఈ సంవత్సరం వరదల కారణంగా పంటలలో తేమ శాతం అధికంగా ఉండటం, రావాల్సిన పంట దిగుబడి తగ్గడం వంటి ఇబ్బందులు ఉన్నాయని అన్నారు. పత్తి పంట ఆరబెట్టుకొని తీసుకొని వస్తే ఖమ్మం జిల్లాలో ఉన్న 9 జిన్నింగ్ మిల్లుల వద్ద సిసిఐ ద్వారా మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డులలో ప్రైవేట్ వ్యాపారులు సైతం పత్తి కొనుగోలు చేస్తారని, అక్కడ మద్దతు ధర, కటింగ్ వంటి సమస్యలు ఉంటే సమాచారం అందించాలని, రైతులకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. సీసీఐ తేమ శాతం అంశంలో రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల సౌకర్యార్థం పత్తి కొనుగోలు సంబంధిత సేవలను అందించేందుకు 8897281111 నెంబర్ పై వాట్సాప్ బాట్ ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా రైతులు పత్తి అమ్మకం, అర్హత, అమ్మకాల వివరాలు, తరుగు స్లిప్, చెల్లింపు స్థితి, సిసిఐ సెంటర్లలో వేచించే సమయం, కొనుగోలు వంటి అంశాలను తెలుసుకోవచ్చునన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పత్తి మద్దతు ధర, రైతులకు సూచనలకు సంబంధించి వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన కరపత్రాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, మార్కెట్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కులగణన.. పై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు





తిరుమలాయ పాలెం, సూర్య మేజర్ న్యూస్ :- తిరుమల యపాలెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు. కులగనల గురించి పంచాయతీ కార్యద ర్శులకు ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్. ఎంపీ ఓ సూర్యనారా యణ.. అవగాహన సదస్సు ఏర్పా టు చేశారు. రాష్ట్రంలో కులాలు, ఉపకులాల వారీ లెక్క తేల్చేందుకు రంగం సిద్ధమైంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల్లోని కులాలు, వాటి ఉపకులాల వివరాలతోపాటు ఆయా కులాలకు చెందినవారి సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతుల వివరాల నూ ప్రభుత్వం సేకరించనుంది. దీంతో కులగణనకు అవసరమైన సిబ్బందిని అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి తీసుకోవాలని ప్రణాళిక విభాగం నిర్ణయించింది అని సూచించారు. క్షేత్రస్థాయిలో కులగణన ప్రారంభమయ్యాక 10–15 రోజుల్లో వివరాల సేకరణ చేయాలని సూచించారు కాగా, ప్రభుత్వం నిర్వహించబోయే కులగణనలో కులాలతోపాటు వ్యక్తులు, వారి ఆర్థిక పరిస్థితులు, వృత్తి, ఆదాయం వంటి వివరాలను ప్రశ్నావళిలో నమోదు చేయనున్నారు. ముఖ్యంగా ఆయా కుటుంబాల్లో రాజకీయ ప్రాతినిధ్యం ఏమైనా ఉందా? గతంలో ఏమైనా రాజకీయ పదవుల్లో ఉన్నారా? ప్రభుత్వ ఉద్యోగం ఉన్నదా ?అనే అంశాలను సేకరించనున్నారు. ఈ వివరాలన్నింటినీ మాన్యువల్‌గా సేకరించి.. ఏరోజుకారోజు వివరాలను ఆన్‌లైన్ చెయ్యాలి అని సూచించారు. అలాగే ప్రతి 150 కుటుంబాలకు ఒక బ్లాక్ ను ఏర్పాటు చేసి ప్రతి బ్లాక్ కు ఒక ఎంప్లాయ్ ను ఏర్పాటు చేయనున్నారు దీనివల్ల మొత్తంగా ఎన్ని బ్లాకులు ఉంటాయో ఎంతమంది సిబ్బంది అవసరమవుతారో ఒక అవగాహన వస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. షేక్ షీలార్ సాహెబ్...ఎంపీఓ సూర్యనారాయణ . మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో కొవ్వొత్తులతో పోలీసుల ర్యాలీ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి అక్టోబర్21) మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ అమరవీరులను స్మరిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాని ఆకాంక్షిస్తూ సోమవారం రాత్రి కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుండి బస్టాండ్, సినిమాహాల్ సెంటర్, అంబేద్కర్ సెంటర్ మీది గా ర్యాలీ సాగింది. ఈసందర్భంగా బస్టాండ్ సెంటర్ లో జరిగిన సభలో సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం లు మాట్లాడుతూ ప్రజా రక్షణలో ఎందరో పోలీసులు అమరులైనారన్నారు. సంఘవిద్రోహ శక్తుల ఆటకట్టించి సమాజంలో ప్రతి పౌరుడు నిశ్చింతగా ఉండటానికి పోలీసుల శ్రమను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పోలీసులకు పౌరులు సహకరించి నేరరహిత సమాజానికి కృషి చేద్దామన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడలకు ముదిగొండ గురుకుల విద్యార్థులు ఎంపిక..



మధిర, సూర్య మేజర్ న్యూస్:

రాష్ట్రస్థాయి అండర్ 17, అండర్ 19. పోటీలకు ముదిగొండ గురు కుల విద్యార్థులు ఎంపికైనట్లుపాఠశాల ప్రిన్సిపల్ కే. శ్రీనివాస రావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విరించి చెస్ అండర్ 19 విభాగానికి , ధనుష్ సాయి కోకో అండర్ 17 విభాగానికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీలలో కూడా నైపుణ్యత చాటుకోవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదివి చదువుతోపాటు క్రీడలను కూడా అలవరు చ్కోవాలని సూచించారు. మొదటి నుండి ముదిగొండ గురుకులకు గుర్తింపు తెచ్చే విధంగా ఇక్కడ విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తూ ఉన్నారని ఆయన అన్నారు. ప్రతిసారి కూడా జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే క్రీడలకు హాజరై పోటీ చేసి గెలుపొంది బహుమతులను సాధిస్తున్న విద్యార్థులు తమ పాఠశాలలో చాలామంది ఉన్నారు తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థులను పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పి రాములు, కె నాగేశ్వరరావు, పిడి సతీష్ ,పిటి శ్రీను. పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

సూర్య
www.suryaa.com



# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పీ డి ఎస్ యు

**–పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయకపోతే ప్రజాప్రతినిధుల ఇండ్లను ముట్టడిస్తాం నామాల ఆజాద్ పీ డీ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,**

**–పి. డి. యస్. యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు నేటికీ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెలగాటమాడుతున్నదని పి. డి. యస్. యూ తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అజాద్,జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ పి.డి.యస్.యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా వెళ్ళగా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలియజేస్తున్న విద్యార్థి సంఘ నాయకులను పోలీసులు అడ్డుకోగా, వారితో వాగ్వాదం చేసి, ర్యాలీగా ధర్నా చౌక్ వెళ్లి తమ నిరసన కొనసాగించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందని, అధికారంలోకి వస్తే రాష్ట్ర విద్యారంగాన్ని గాడిలో పెడతానని తెలంగాణ విద్యార్థి లోకానికి హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వం అనుసరించిన విద్యార్థి వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తూ, విద్య వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారిన విద్యార్థుల వెతలు, గాథలు మాత్రం మారటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ, ఎస్టీ ,బీసీ,మైనారిటీ వర్గాల విద్యార్థుల చదువులు, జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీలతో పాటు ఉన్నత చదువులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు గత మూడేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రాకపోవడంతో డబ్బులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకునే ఆర్థిక స్థోమత లేక పీజీ ఇతర వృత్తివిద్య కోర్సుల ఎంట్రన్స్ లలో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత విద్యలో అడ్మిషన్ పొందలేక విద్యార్థుల విలువైన జీవితాలను నష్టపోవాల్సి వస్తున్నదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను పరిష్కరిఇస్తామని చెప్పారు. వీటితో పాటు స్కాలర్షిప్ బకాంయిలు కూడా విడుదల చేసి విద్యార్థుల విద్య భవిష్యత్తు నాశనం కాకుండా చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థులందరూ ఎమ్మెల్యేలు ,మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు వినయ్, చంద్రశేఖర్, నాయకులు పృథ్వి, సందీప్, ప్రసాద్, అనిత, కావ్య, దీప్తి, యశ్వంత్, స్టాలిన్, మాల్సూర్, సాయి, కరుణ, వీణ తదితరులు పాల్గొన్నారు.

## హైవేల నిర్మాణాలు వేగవంతం చేయండి

**– ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** జిల్లా మీదుగా సాగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఎన్ హెచ్ఏఐ అధికారులను ఆదేశించారు. సంబంధిత అధికారులు ఎంపీని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం రాత్రి కలిసి.. మ్యాప్ ను చూయించగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆ అధికారులతో మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ – అమరావతి, సూర్యాపేట – జంగారెడ్డి గూడెం జాతీయ రహదారులు, ఖమ్మం – కొరివి హైవేలను కలుపుతూ.. ఖమ్మంలో నిర్మించే రింగ్ రోడ్డు, డీపీఆర్ వివరాలను ఆరా తీశారు. సూర్యాపేట – జంగారెడ్డి గూడెం మార్గంలో ఎక్కడెక్కడ సర్వీస్ పాయింట్లు ఇస్తున్నారని ఎంపీ ప్రశ్నించారు. ప్రస్తుతం నిర్మాణాల పురోగతి ఎలా ఉందో తెలుసుకుని.. పూర్తి వివరాలు తనకు అందజేయాలని కోరారు. దిశ సమావేశంలో కూడా చర్చించి సకాలంలో పూర్తి అయ్యేలా చూస్తానని ఎంపీ ఈ సందర్భంగా అన్నారు.

## ఎక్స్ లెన్స్ అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయులు మౌలాలి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 23 :**
మండల పరిధి పేరువంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వతిస్తున్న ఎండి మౌలాలి ఎక్స్ లెన్స్ అవార్డు అందుకున్నారు ఆదివారం హైదరాబాదులోని శారదా ఎడ్యుకేషన్ ట్రస్టు వారు ఈ అవార్డును ఆయనకు అందజేశారు గత 18 సంవత్సరాల నుంచి పేద విద్యార్థులు విద్యాభివృద్ధికి సహకరిస్తూ జ్ఞానం శాస్త్రీయత సమతూలం వైపు శ్రమ పట్ల గౌరవం వైపు నడిపించుటకు విద్యార్థుల హృదయాల్లో కుతూహలం వారి కళలను ఆలోచనలకు అనుగుణంగా భోధన చేస్తూ విద్య రంగంలో వారిని ముందుకు తీసుకువెళ్తున్నారు అందులో భాగంగా విద్యార్థుల్లో సామూహిక స్ఫూర్తి నింపే కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు అనంతరం విద్యార్థులు క్రమశిక్షణ విలు వలు సాహిత్యం వైపు సరికొత్త ఆలోచనలు పెంపొందించారు ఉపాద్యాయ వృత్తి విద్యార్థి తరాల జీవితాన్ని మార్చే విధంగా భోజన చేస్తున్న ందుకు ఆయన సేవలను గుర్తించి పై విధంగా శారద ఎడ్యుకేషన్ వారు ఈ అవార్డును అందజేశారు ఈ సందర్భంగా హైదరాబాదులో బిర్లానిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ కమల మనోహర్ మౌలాలికి సదరు అవార్డును అందజేశారు.

## గర్ల్స్ హైస్కూల్లో మహిళా శిశు సంక్షేమంపై అవగాహన సదస్సు.





**మధిర సూర్య మేజర్ న్యూస్**

గర్ల్స్ హై స్కూల్ మధిర లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమం పై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మైనర్ బాలికలకు వివాహంపై , తొందరగా పెళ్లిళ్లు చేసుకోవద్దని, ఇంటర్నెట్ జోలికి వెళ్లొద్దని, మ్యాగీలు , కురుకురేలు తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని,ఇటీవల కర్ణాటకలో పానీ పూరి తినడం వల్ల క్యాన్సర్ వస్తుందని న్యూస్ లో వచ్చిందని అందువల్ల వాటి తినవద్దని, బాలికలకు వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ డిస్టిక్ మిషన్ సమీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి కుమారి, డాక్టర్ హేమలత, ప్రధానోపాధ్యాయులు హైమావతి, పిడి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రేఖ ముత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–** మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ ముత్తయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా సోమవారం వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వారితోపాటు పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ రామ సహాయం నరేష్ రెడ్డి అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ కాంగ్రెస్ మండల్ నాయకులు పోట్ల కిరణ్ మేకల సైదులు మట్ట వెంకటేశ్వరరావు చిప్పరపల్లి రమేష్ కేస కొమరయ్య కేస యాదగిరి లూనావత్ పాండు మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న తురక వేణు వెంకట్, కుటుంబ సభ్యులు కాంగ్రెస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించిన ఎంఈఓ వై ప్రభాకర్

మధిర సూర్య రూరల్



సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో జరిగిన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పాఠశాల జిల్లాస్థాయి క్రీడలలో రాణించి ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున రాష్ట్రస్థాయికి ఎంపికైన మాటూరు హైస్కూల్ విద్యార్థినులను మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రారంభమైన సంగ్రహణాత్మక మూల్యాంకనం –1 పరీక్షల తనిఖీలో భాగంగా మాటూర్ ఉన్నత పాఠశాల సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్రస్థాయికి రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైన మేడిశెట్టి మహాలక్ష్మి చిలువేరు జయశ్రీ లను ప్రత్యేకంగా అభినందిస్తూ కామారెడ్డిలో అక్టోబర్ 28 నుంచి 30 వరకు జరుగనున్న అండర్ –14, ఖమ్మం జిల్లా కల్లూరులో జరుగనున్న అండర్ –17 రాష్ట్రస్థాయి క్రీడలలో కూడా చక్కగా రాణిస్తూ జాతీయస్థాయికి ఎంపీక అయ్యేలా వీరిని తీర్చి దిద్దాలని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డికి సూచించారు. విద్యతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరికి, పిడి శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కోలా వెంకట్రామమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22, అక్టోబర్ 2024

# కేంద్ర ప్రభుత్వంపై మావోయిస్టుల సంచలన ఆరోపణలు


अक्टूबर 21-22 को देशभर में विरोध दिवस मनाओ!

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో కొనసాగిస్తున్న గిరిజనుల ఊచకోత, విప్లవకారుల హత్యలకు వ్యతిరేకంగా అక్టోబర్ 21 22 తారీకులలో దేశవ్యాప్తంగా నిరసన దినోత్సవాలు జరుపుకోవాలని పిలుపునిస్తూ స్పెషల్ జోనల్ కమిటీ పేరుతో లేఖ విడుదల చేసింది. ఈ లేఖలో బిజెపి ప్రభుత్వంపై, భద్రతా బలగాలపై సంచలన ఆరోపణలు చేసింది. సెప్టెంబర్ 23న కాకూర్-పారాడి, అక్టోబర్ 4న తుల్తులి-గవాడీ ఎన్కౌంటర్లలో మృతి చెందిన సహచర మావోయిస్టులకు ఘన నివాళులు అర్పించారు. తుల్తులి-గవాడీ ఎన్కౌంటర్లో భద్రతా బలగాల వైపు నుండి కూడా కొందరు మరణించారని ఈ విషయాన్ని బయటకు రాకుండా కప్పిపుచ్చుకునేందుకు పాలక యంత్రాంగం విఫల ప్రయత్నం చేస్తున్నదన్నారు. మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేసేందుకు రాజ్యాంగ విరుద్ధంగా సైన్యానికి చెందిన బలగాలను ఉపయోగించడంతోపాటు ఆర్పిజి వంటి భారీ ఫిరంగి ఆయుధాలను ఉపయోగిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఎస్ జెడ్ సి సభ్యురాలు కామ్రేడ్ నీతి గత రెండేళ్లుగా అనారోగ్యంతో ఉన్నారని, కనీసం ఆయుధం పట్టుకునే స్థితిలో కూడా లేదని తెలిపారు. తుల్తులి ఎన్కౌంటర్లో కామ్రేడ్ నీతిని సజీవంగా, నిరాయుధంగా పట్టుకుని హింసించి హత్య చేసారని ఆరోపించారు. గాయపడిన స్థితిలో దొరికిన మహిళా మావోయిస్టులకు జుట్టు కత్తిరించి, క్రూరంగా హింసించి చంపారన్నారు. ఈ ఘటనను స్ఫూర్తిగా తీసుకుని ఇతర రాష్ట్రాల్లో కూడా విప్లవోద్యమంపై అణచివేత అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పడం సిగ్గుచేటన్నారు. దేశ,విదేశాల కార్పొరేట్ కంపెనీల కోసం సుర్జాగర్, దాంకోడివాహి వంటి గనులను తెరిచేందుకు కాలూరు-టేకమెట్ల, కాకూర్-పారాడి మారణకాండలు జరిపారని అందులో చాలామంది గ్రామస్తులు, విప్లవకారులు అమరులయ్యారని తెలిపారు. విప్లవ ఉద్యమాన్ని అంతం చేయడానికి మాడ్ లో సైన్యాన్ని మోహరించేందుకు సిద్ధమై మనోవర్ రేజ్ పేరుతో సైనిక శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని దీనికోసం అతి పురాతన తెగ అయిన మాదియ తెగ గిరిజనులను మాడ్ నుంచి తరిమి కొట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కగార్ దాడుల లక్ష్యం ఆదివాసీ ప్రజలను అడవుల నుండి తరిమి వేయడమేనన్నారు. ఆపరేషన్ కగార్ ను తక్షణమే నిలిపివేసి, మాడ్ లో మనోవర్ రేజ్ స్థాపన ప్రాజెక్టును ఉపసంహరించుకుని విదేశీ కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలను రద్దు చేసుకునేంతవరకు అమరుల ఆదర్శాల స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

# దేశవ్యాప్త కార్మిక సంఘ నిర్మాణం కోసమే టియూసిఐ లో ఐఎఫ్టియూ విలీనం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో టియుసిఐ లో ఐటియు విలీనమై జరిగిన సభను విజయవంతం చేసిన కార్మిక వర్గానికి అభినందనలు తెలియజేస్తూ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టియుసిఐ జిల్లా కోశాధికారి పెద్ద బోయిన సతీష్ మాట్లాడుతూ దేశవ్యాప్త కార్మిక సంఘ నిర్మాణం కోసమే టియూసిఐ లో ఐఎఫ్ టియూ విలీనం జరిగిందన్నారు.ఒక బలమైన కార్మిక ఉద్యమాన్ని బీడీ, భవనా ఆటోమోటార్, కేజీబీవీ, సింగరేణి హమాలీ మిల్ గోదాం వర్కర్స్, గ్రామపంచాయతీ, మున్సిపల్ తదితర రంగాలలో పనిచేస్తుందన్నారు.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధంగా ఐఎఫ్టియుగా ఉన్న నిర్మాణాలను ప్రతిష్టపరుస్తూ విస్తరిస్తూ కొనసాగుతున్నామన్నారు. ఈ క్రమంలో దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల అణిచివేత దోపిడీ పెరుగుతున్నదని, కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వచ్చాయని, ఆర్థిక దోపిడీఏ కాకుండా మత ఉన్మాద దృక్పథంతో పాసిస్తు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నదన్నారు. దేశవ్యాప్త నిర్మాణానికి ఐఎఫ్టియును టీయూసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తీర్మానించారు. దానిలో భాగంగానే ఈనెల అక్టోబర్ 20వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విలీన సభను నిర్వహించుకున్నామన్నారు. ఈ విలీన సభకు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి తరలివచ్చిన వివిధ రంగాల కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు.మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దుకై సమాన పనికి సమాన వేతనం కనీస వేతనాల జీవో సవరణకై నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న పాసిష్ఠ విధానాలకు రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కార్మిక సంఘాలను కార్మికులను ఐక్య ఐక్యం చేయుటలో టియుసిఐ తన పాత్ర పోషిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాజశేఖర్. ఏం చంద్రశేఖర్. కృష్ణ. సుల్తాన్ బి. వజ్రమ్మ.రాజేశ్వరి.రమణ.నరసింహ. సునీత. హుస్సేన్ బి. కరుణ. మరియా. శంకర్. తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత మార్కెట్‌ను ఏర్పాటు చేయాలి- ఎర్రబాబు

### పత్తికి రూ 10 వేల మద్దతు ధర కల్పించాలి- చంద్ర నరేందర్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్‌యార్డ్‌ను ఏర్పాటు చెయ్యాలని సిపిఐ వైరా నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర బాబు డిమాండ్ చేసారు. సోమవారం యాస రోశయ్య అధ్యక్షన మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఎర్రబాబు పాల్గొని మాట్లాడుతూ మండల పరిసర ప్రాంత రైతుల వద్ద పత్తి కొనుగోళ్ళతో మార్కెట్ కు అధిక ఆదాయం వస్తున్నా వ్యాపారులకు, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు,ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. మార్కెట్ లో వ్యాపారులు,కార్మికులకు సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. శాశ్వత మార్కెట్ యార్డ్ ఏర్పాటు కొరకు సిపిఐ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిందని, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పత్తి పంటకు 10 వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు వేల రూపాయలు పెట్టుబడితో అనేక అవస్థలు పడుతు పంటలను సాగుచేస్తున్నారని,ఇటీవల కురిసిన వర్షాలకు పంట తడిసి పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను రూ 10 వేలు గా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని చంద్ర నరేంద్ర కుమార్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కె నాగుల్ మీరా, సిపిఐ నాయకులు యల్లంకి మధు, గార్లపాటి వీరభద్రం, ఎస్కె చాందు పాషా, తూము కోటయ్య, సొసైటీ డైరెక్టర్ కాళ్లోజీ రజిని, పోన్నేకంటి వెంకటేశ్వర్లు, వల్లమల సామెలు, సిరిపురపు వెంకటేశ్వర్లు, చిమాట ముత్తయ్య, కొండా వీరయ్య, కంచర్ల రాజు, నిమ్మటూరి లచ్చయ్య, పాలేపు ప్రభాకర్, పత్తిపాటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాల నేపంతో కుంజా బిక్షం అనే వ్యక్తి దారుణ హత్య



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** మంత్రాలు (క్షుద్ర పూజలు)చేస్తున్నాడనే నెపంతో కుంజా బిక్షం (40) అనే వ్యక్తిని దారుణంగా హత్య చేసిన ఘటన మండల పరిధిలోని రాచ బండ్ల కోయగూడెం లో జరిగింది. బ౯తాల ఎాడు౯ౕ వంచాయంతీ, రాచ బండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన కుంజా బిక్షం అనే వ్యక్తిని కుంజా ప్రవీణ్, మల్కం గంగయ్య అనే ఇద్దరు వ్యక్తులు కలిసి పథకం ప్రకారమే భిక్షం ను మద్యం సేవించేందుకు గ్రామ సమీపంలోని చెక్ డ్యాం వద్దకు తీసుకువెళ్లారని, మద్యం సేవించిన అనంతరం ప్రవీణ్, గంగయ్య ఇద్దరు కలిసి బిక్షం ముఖంపై బండరాయితో కొట్టి హత్య చేసి, మృతదేహాన్ని చెక్ డ్యాం వద్ద వాగులో పడేశారని, సమాచారం అందుకున్న జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికి తీసి హత్యకు గల కారణాలను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. హత్యకు పాల్పడిన వ్యక్తులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు వితరణ



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ విద్యానగర్ వారి ఆధ్వర్యంలో సభ్యులు సీతారామ శాస్త్రి ద్వారా భార్గవి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి యూ ఎస్ ఏ రూ 6 వేల విలువైన నూతన వస్త్రాలు కొత్తగూడెం, రామాంజనేయ కాలనీ పంచాయతీ 15 మంది పారిశుద్ధ్య సిబ్బంది కి వితరణ చేయటం జరిగింది . ఈ సందర్భంగా సెక్రటరీ సురేష్ కుమార్ పారిశుద్ధ్య కార్మికులు వల్లనే మనం అందరం చాలా ఆరోగ్యంగా ఉంటున్నామని అలాంటి వారికి ఎక్కడో అమెరికాలో వున్న దాతలు సభ్యులు సీతారామ శాస్త్రి ద్వారా ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు మాట్లాడుతూ పదిహేను సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,సీతారామ శాస్త్రి సభ్యత్వం తీసుకున్న రెండు నెలల కాలంలోనే దాదాపు వారి ద్వారా ఏడెనిమిది కార్యక్రమాలు చేయటం జరిగిందని పంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలకు ఆర్థిక సాయం అందించిన భార్గవి రెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు.మాజీ సర్పంచ్ సరిత మాట్లాడుతూ సితారామ శాస్త్రి పంచాయతీ కో- ఆప్షన్ సభ్యులు గా సేవలు అందించారని వారి విలువైన సలహాలతో పంచాయతీ అభివృద్ధి కి కృషి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు జ్ఞాన మూర్తి , కుమారి, సీనియర్ సభ్యులు పాండురంగారావు, శివ రామక్రిష్ణ రాజేంద్రప్రసాద్, కామేశ్వరరావు, మైనేని నాగేశ్వరరావు, రామచంద్రరావు, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29ను రద్దు చేయండి.



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** జీవో నెంబర్ 29ను రద్దు చేయాలని,ఏజెన్సీ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు అశోక్ బాబు నాయక్ సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ ఎగ్జామ్ ను రీ షెడ్యూల్ చేయాలని దానివల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తీవ్రం నష్టం జరుగుతుందని, ఉద్యోగ నియామకాల్లో మెరిట్ కం రోస్టర్ పాటించాలని కోరారు. 29 జీవో వల్ల ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు వారి రిజర్వేషన్ మేరకే పరిమితం చేస్తున్నారని, మెరిట్ లో మార్కులు సాధించిన ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు వారు సాధించిన మార్కుల ఆధారంగా జనరల్ క్యాటగిరి లో ఎంపిక చేయాలని కోరారు. ఈ కొత్త 29 జీవో వల్ల ఎస్సీ, ఎస్టి,బిసి ఓపెన్ క్యాటగిరిలో అర్హత సాధించిన రిజర్వు కేటగిరికి పరిమితం చేశారన్నారు. పాత 55 జీవో వల్ల ఎస్సీ,ఎస్టి,బిసి అభ్యర్థులు మెరిట్ ఆధారంగా రిజర్వ్, ఓపెన్ క్యాటగిరిలో పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందని, కాబట్టి జీవో వివాదం లేకుండా భవిష్యత్ నియామకాల్లో ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు నష్టం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.

# కేఓసిలో బొగ్గు టిప్పర్ డ్రైవర్ల, క్లీనర్ల సమ్మె

### ఏడు సంవత్సరాలుగా పెరగని వేతనాలు

### చర్చలకు పిలిచి వాయిదా వేసిన అసోసియేషన్




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని నుంచి బిపిఎల్, నవభారత్, కొత్తగూడెం ఆర్ సిహెచ్ పి, టిప్పర్ల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ చేస్తున్నా డ్రైవర్ల వేతనాలు పెంచాలని కోరుతూ సోమవారం నిరవధిక సమ్మెకు దిగారు. గత పది నెలల కిందట సమ్మె నోటీస్ ఇచ్చిన వాయిదా పడుతూ వచ్చిందని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, టియు సిఐ యూనియన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, టిప్పర్ డ్రైవర్ల సమావేశంలో తెలిపారు. సమావేశంలో మాట్లాడుతూ టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టేకులపల్లి టిప్పర్ కార్యాలయంలో డ్రైవర్ల వేతనాల కోసం సోమవారం మధ్యాహ్నం చర్చలకు యాజమానులే ఆహ్వానించారని. తిరిగి చర్చలకు రాకుండా తాత్సారం చేస్తూ ఈనెల 28వ తారీకు నాడు చర్చలు జరపాలని ఫోన్లో మాట్లాడటం వలన డ్రైవర్లు సోమవారం నుంచి నిరవధికంగా సమ్మెలోకి వెళ్తున్నారని వివరించారు. ఇప్పటికైనా టిప్పర్ యాజమానులు, అసోసియేషన్, ఇది నిరవధిక సమ్మెగా మారకముందే పిలిచి చర్చలు జరిపి ఒప్పందం చేయాలని గత పదకొండు నెలలుగా ఓపికతో ఎన్ని వాయిదాలు పెట్టినా సమ్మెకు వెళ్లకుండా సామరస్యంగా చర్చలు జరిపి వేతనాలు పెంచుకోవాలని యూనియన్ నాయకత్వం ఎన్నిసార్లు ప్రయత్నం చేసిన చివరికి టిప్పర్ అసోసియేషన్ వాళ్లు సమ్మెకు పోయే విధంగా చేస్తున్నారని ఇది మంచిది కాదని వారికి విజ్ఞప్తి చేశారు. వేతన డ్రైవర్ల వేతనాలు పెంచేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సమ్మెలో మోటార్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మధార్, చింటు, రాజేష్, చంటి, వీరభద్రం, రమేష్ బాబు, నరసింహారావు, రాజా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పల్లెల్లో పథకాల చిచ్చు?



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యిందని బహుజన సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ అన్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక గురించి కమిటీల ఏర్పాటుపై బిఎస్పీ అభిప్రాయాన్ని సోమవారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల ఎంపిక కోసమై గ్రామ పంచాయతీల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టో అమలు చేయకుండా కమిటీల ఎంపిక పేరుతో డ్రామా మొదలు పెట్టిందన్నారు. కమిటీల ఎంపిక ప్రక్రియ గ్రామాలలో గందరగోళానికి తెరలేపుతున్నదని, పచ్చని పల్లెల్లో గొడవలకు కారణమవుతున్నదన్నారు. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలే కమిటీ సభ్యులుగా ఉండే అవకాశం మెండుగా ఉండడం వల్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగదబోదని అన్నారు. సమగ్ర సర్వే ద్వారా ఇప్పటికే అర్హుల సమాచారం రెవెన్యూ, పంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్నదని ఆ సమాచారంతో ఎంపిక చేస్తే సరిపోతుందని అభిప్రాయం పడ్డారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.

# ఎంఈఓ జుంకిలాల్ ను సత్కరించిన ప్రధాన ఉపాధ్యాయులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్న్యూస్)** – మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) నూతనంగా బాధ్యతలు చేపట్టిన బానోత్ జుంకిలాల్ ను మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. జుంకిలాల్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య, నాగుల్ మీరా, సంజీవరావు, మంగవేణి, సుభద్రమ్మ, పద్మజా, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు అమలు చేయాలి

### కెఓసి భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

### సింగరేణి కోయగూడెం ఉపరితల గని భూ నిర్వాసితుల ధర్నా




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలం సింగరేణి కోయగూడెం ఉపరితల గని భూ నిర్వాసితులకు హైకోర్టు తీర్పు అమలు జరిపి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం ఆర్డీఓ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేశారు. అంతకు ముందు మంచి కంటి భవన్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భద్రాచలం మాజీ ఎంపీ మిడియం బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ లు మాట్లాడుతూ టేకులపల్లి మండలం లచ్చగూడెం, కోయగూడెం, దంతెలతండ, కొత్తతండ, జేత్యతండ గ్రామాలకు చెందిన 105 మంది గిరిజన కుటుంబాలు సాగు భూములు కోల్పోయారని అన్నారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎటువంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం వల్ల నిర్వాసితులు వ్యవసాయ కార్మిక సంఘం, భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించారన్నారని తెలిపారు. 2011,2024 సంవత్సరాలలో రెండు సార్లు హైకోర్టు లో నిర్వాసితులకు న్యాయం చేయాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. వెంటనే అధికారులు గిరిజన నిర్వాసితులకు భూమి నష్టపరిహారం, ఉద్యోగాలు, భూమికి బదులు భూమి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈసం నరసింహారావు, కడుదుల వీరన్న, పూనెం స్వామి, దొడ్డ సంపత్ కుమార్, కోటేశ్వరరావు, బోడ క్రిష్ణ, బానోత్ క్రిష్ణ , ఈసం చుక్కమ్మ, భట్టు సత్తెమ్మ, చీమల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలపై విద్యార్థులకు అవగాహన. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ.





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డిసార్డర్ ప్రివెన్షన్ డే సందర్భంగా అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలపై కోయగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లా డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుకృత విద్యార్థులకు అవగాహన కల్పించడం సోమవారం జరిగిందన్నారు. అయోడిన్ లోపం వల్ల గర్భస్రావం, మృత శిశువు జననం, పిండం అభివృద్ధి లోపం, బుద్ధిమాంద్యం గల పిల్లలు జన్మించడం ,తక్కువ మానసిక శారీరక పెరుగుదల ,గాయిటర్ వ్యాధి, నేర్చుకునే సామర్థ్యం తక్కువగా ఉండడం, వల్ల చదువులో ఆటల్లో వెనుకబడిపోవడం ,పుట్టుకతో చెవుడు, మూగతనం ,మరుగుజ్జుతనం ,కండరాలు బిగుసుకుపోవడం , తెలివి తక్కువగా ఉండడం లాంటి లక్షణాలు ఉంటాయని ,వీటన్నింటి నివారణకు శక్తి , మేధస్సు వికాసానికి అయోడిన్ ఉప్పునే తప్పనిసరిగా వాడాలని కోరారు. గ్రామాలలోని ప్రతి ఇంటిని ,ప్రతి పాఠశాలను ,హొటల్స్ ను సందర్శించి, వారు వాడే ఉప్పులో అయడిన్ ఉందో లేదో , తప్పనిసరిగా పరీక్షించాలని, ప్రతి ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు లోగో ఉండాలని ,అయోడిన్ ఉప్పు తయారీ దగ్గర నుండి ఆరు నెలల లోపు ఆ ఉప్పుని ఉపయోగించాలని, అయోడిన్ ఉప్పుని భద్రపరిచిన డబ్బా మూత గట్టిగా బిగించాలని, అయోడిన్ ఆవశ్యకత ఉపయోగాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని , వైద్య సిబ్బందిని,ఆశా కార్యకర్తలను కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ, అసాంక్రమిక వ్యాధుల జిల్లా అధికారి డాక్టర్ మధు వరుణ్ ,స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగబండి వెంకటేశ్వర్లు ,ప్రధానోపాధ్యాయుడు అమర్ సింగ్, ఉపాధ్యాయులు కిషోర్ సింగ్ ,నాగేశ్వరరావు, తారాబాయి, రమాదేవి, మంగమ్మ ,లక్ష్మీనారాయణ, మోతిలాల్ ,రాంబాబు ,వెంకటేశ్వర్లు ,బాలరాజు, జానకి పగిడిద్దరాజు ,వైద్య సిబ్బంది రమణకుమారి, వెంకటరమణ ,సునీత ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు ఘన నివాళి






**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)-** విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీస్ అమర వీరులకు మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం సాయంత్రం ఘన నివాళులు అర్పించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురష్కరించుకొని సిఐ కరుణాకర్, ఎస్ఐ యయాతి రాజు, అదనపు ఎస్ఐ శివరామకృష్ణల ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో కలిసి పట్టణ వీధుల్లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమర వీరులను గుర్తుచేసుకుంటూ వారికి నివాళి అర్పించారు. అమర వీరులను గుర్తు చేసుకోవడం మన బాధ్యత అని సిఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దిశా కమిటీ మెంబెర్‌గా మాజీ జిఎం ఆనందరావు

### సన్మానించిన ఐఎన్ టీయుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** దిశా కమిటీ మెంబెర్ గా నియమించబడిన మాజీ జిఎం అందెల ఆనందరావుని ఐఎన్ టీయుసి యూనియన్ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సోమవారం సన్మానించడం జరిగినది. సింగరేణి కలరీస్ లో సుదీర్ఘ కాలం జనరల్ మేనేజర్ గా సేవలందించిన ఆనంద రావు కి పార్లమెంట్ స్థాయి దిశా కమిటీ మెంబెర్ గా నియమించబడి నందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబరం శుభాకాంక్షలు తెలపడం జరిగినది. దిశా కమిటీ మెంబెర్ గా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి లకు ఆనందరావు ధన్యవాదములు తెలపడం జరిగినది.ఈ సన్మాన కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, కార్పొరేట్ ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎస్. పితంబరం రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు చీకటి కార్తీక్,విప్లవ్ రెడ్డి, బూటుక రాజేశ్వర్ రావు, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, మహేష్,సోమ్లా, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన అన్నిరకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**అఖిలభారత రైతుకూలీ సంఘం నాయకులు**



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తూ పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు గొగ్గెల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించి రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని మండల కేంద్రాల్లో వరి కొనుగోలు కేంద్రంతోపాటు మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వరి మొక్కజొన్న తదితర పంటలకు ప్రభుత్వం రూ 500లు బోనస్ ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసిల్దార్ శకుంతలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు మాచర్ల సత్యం, ఈసం సమ్మయ్య, రాంబాబు, జోగ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో దెబ్బ

**మహారాష్ట్ర - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోఎన్ కౌంటర్**

**ఐదుగురు మావోయిస్టుల మృతి.**

**జవాన్ కు గాయాలు**

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** – మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లతో కీలక నేతలతో పాటు క్యాడర్ను కోల్పోతున్న మావోయిస్టు పార్టీ తాజా గా జరిగిన ఎన్ కౌంటర్ లో మరో ఐదుగురిని కోల్పోయింది. మహారాష్ట్ర – చత్తీస్‌గఢ్ సరిహద్దులోని గఢ్చిరోలీ అటవీప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్ లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందగా ఒక జవాన్ గాయపడ్డారు. రెండు రాష్ట్రాల సరిహద్దు గఢ్చిరోలీ, నారాయణ్ పూర్ జిల్లాల సరిహద్దు కోఫ్రి భామ్రాగడ్ తాలూకా లోని అటవీప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారనే నిఘా వర్గాల సమాచారంతో సి 60, సి ఆర్ పి ఎఫ్ దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఎదురు పడటంతో భీకరంగా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఎన్కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందగా ఒక జవాన్‌కు గాయాలయ్యాయి. గాయపడ్డ జవాన్ ను జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందచేస్తున్నారు. మృత దేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఘటనా స్థలంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

## కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు**

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల కేంద్రం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ నివాసంలో బిజెపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. రైతుకు పెట్టుబడి సాయం రూ 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఖరీఫ్ పంట కాలం అయిపోతున్నా నేటికీ పెట్టుబడి సాయం రైతులకు అందలేదన్నారు. మహిళలకు నెలకు రూ 2,500, వృద్ధులకు రూ 4 వేలు పెన్షన్ ఇస్తామని అమలు చెయ్యడంలో కాంగ్రెస్ విఫలమయిందన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు రూ 12 లక్షలు ఇస్తామని సాధ్యం కాని హామీలను కాంగ్రెస్ ప్రకటించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చెయ్యకపోవటంతోనే ప్రజలు వారికి అధికారాన్ని దూరం చేసారని,ప్రకటించిన హామీలను అమలు చెయ్యని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పేదలను ఇబ్బందులకు గురి చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పట్టిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున కాంగ్రెస్ పార్టీని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ ,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్ ,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరుపరపు పుల్లారావు ,గోపాల్ రావు ,నర్వనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుజరాత్ కంపెనీలు బొగ్గు, ఓబి వెలికి తీస్తున్నాయి

**తగ్గుతున్న సింగరేణి కార్మికులు పెరుగుతున్న కాంట్రాక్ట్ కార్మికులు..**

**ఉపరితల గనులను పరిశీలించిన బృందాకారత్.**





**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)**– మణుగూరు సింగరేణి ఓసి 2 ఉపరితల గనులను సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ కంపెనీలన్నీ గుజరాత్ రాష్ట్రానికి చెందినవని ఆమె తెలిపారు. స్థానిక సింగరేణి అధికారులతో వివరాలు అడిగి అనంతరం దుర్గా, మహాలక్ష్మి , విబిఆర్, ఎంఐపిఎల్ కంపెనీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి మూడవసారి నిర్వాసిత గ్రామంగా మారనున్న కొంత కొండాపురం గ్రామ ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఓపెన్ కాస్ట్ లన్నీ కూడా 50 ప్రైవేటు, 50 సింగరేణి కలసి ఓబి, బొగ్గును వెలికి తీస్తున్నాయన్నారు. ఉపరితల గనుల వలన వేలాది ఎకరాలు ప్రభుత్వ, అటవీ శాఖ భూములు ధ్వంసం అయ్యాయన్నారు. 1991 తర్వాత ప్రైవేటీకరణ వేగం విపరీతంగా పెరిగిందనిసింగరేణి సంస్థలలో స్థానిక భూనిర్వాసితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. భూములు కోల్పోయి ఉద్యోగాలు రాక ఎస్సీ, ఎస్టీ, పేద ప్రజలు వేలాది మంది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఆదివాసి చట్టాలను ఫిఫ్త్ షెడ్యూల్ అమలు చేయకపోవడం వలన ఈ ప్రాంత గిరిజనులు తీవ్రంగా నష్టపోయారని ఆమె తెలియజేశారు. గిరిజన చట్టాలు, ఫిఫ్త్ షెడ్యూల్ కూడా అమలు చేయలేదని, గిరిజనులను సింగరేణి సరైన నష్టపరిహారం ప్యాకేజీ ఇవ్వ లేదన్నారు. ప్రస్తుతం మణుగూరులో అన్ని ఉపరితల గ్రంథంలో గుజరాత్ కు చెందిన కంపెనీలు మాత్రమే పనిచేస్తున్నాయని .ఇతర రాష్ట్రాల నుంచి సుమారు 80 శాతం కార్మికులు ఓబి కంపెనీలలో వివిధ రకాల పనుల్లో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వారికి సరైన సౌకర్యాలు లేక అధిక పని గంటలు పనిచేస్తున్నారని దాని కారణంగా ఒత్తిడి గురై తీవ్ర ఆందోళనకు చెందుతున్నారు. స్థానికులకు 80 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కొత్త కొండాపురం భూ నిర్వాసిత గ్రామాన్ని పరిశీలించారు. మొదటిసారి నిర్వాసితులైనప్పుడు ఎకరానికి రూ 3,500లు ఇచ్చారని భూ నిర్వాసితులు తెలియజేశారు రెండోసారి మణుగూరు ఓసి కారణంగా కొండాపురం గ్రామం రెండోసారి సరైన ప్యాకేజీ అందక చాలామంది భూములు కోల్పోయారని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూములు గుంజుకున్నారని తెలిపారు సిపిఎం పార్టీ భూ నిర్వాసితులకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, సింగరేణి కాలరీ స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డైవర్షన్ రహదారి నిర్మించాలి



**మెయిన్ రోడ్డు పై తాళ్ల పాయి పంచాయతీ ప్రజల ఆందోళన..**

**రెండు గంటల పాటు మహిళలు, యువత రోడ్డుపై ధర్నా..**

**నెల రోజులలో రోడ్డు పోయిస్తా అని చెప్పిన ఎమ్మెల్యే జారే..**

**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – ములకలపల్లి నుండి తాళ్లపాయి మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద రహదారి డైవర్షన్ రోడ్డు నిర్మించాలని తాళ్లపాయి పంచాయతీ ప్రజలు సోమవారం ములకలపల్లి మెయిన్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. సుమారు రెండు గంటలపాటు 200 మందితో తాళ్ల పాయి పంచాయతీ ప్రజలు కోంద్రు సుందర్రావు గడ్డం ఉదయ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సుందర్, ఉదయ్ మాట్లాడుతూ గత ఆరు నెలలుగా ప్రజలు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలం కావున రైతులు, విద్యార్థులు, వృద్ధులు మండల కేంద్రానికి రావాలంటే సుమారు రూ 200 ల చార్జీతో రవాణా సౌకర్యం చేయాల్సి వస్తుందన్నారు. బ్రిడ్జి వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రైలింగ్ వంతెన ప్రమాదకరంగా ఉండడంతో చాలామంది ప్రజలు వంతెన రైలింగ్ వద్ద కింద పడ్డారు. స్థానిక ఎమ్మెల్యే స్థానిక మంత్రి కి పంచాయతీ ప్రజలు గత రెండు నెలల క్రితం వినతులు అందించినప్పటికీ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నెల రోజుల్లో సైడ్ డైవర్షన్ రహదారి నిర్మిస్తానని మాట ఇచ్చిన ఎమ్మెల్యే, నేడు రెండు నెలలు గడుస్తున్నా పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్ఐ బద్రు ఆందోళన కారుల వద్ద వచ్చి నాలుగు రోజులలో సొంత ఖర్చులతో సైడ్ డైవర్షన్ రహదారి నిర్మిస్తానని హామీ ఇవ్వడంతో తాళ్లపాయి పంచాయతీ ప్రజలు ఆందోళన విరమింపజేశారు. ఈ ఆందోళనకు అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు, ఆదివాసి లీగల్ అడ్వైజర్ ఊకే రవి, పోడియం ప్రేమ్ కుమార్, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు నరాటి రమేష్, సిపిఎం పార్టీ మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు, టిడిపి పార్టీ జిల్లా నాయకులు పువ్వాల శ్రీను, శంకర్రావు, బిక్కు మల్ల సుధాకర్, బి ఆర్ ఎస్ నాయకులు కుంజ రాంబాబు, మాజీ సర్పంచ్ వాడే నాగరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కుంజ కృష్ణ, జనసేన పార్టీ జిల్లా నాయకులు రాంబాబు, గ్రామస్తులు కోంద్రు బాబు, కారం రాంబాబు, గడ్డం రాములు, కీసరి రమేష్, సున్నం సాగర్ తదితరులు ఉన్నారు.

## మునగ పంటలపై రైతులకు అవగాహన పెరగాలి-ఏడిఏ



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలోని వెంకట్యాతండా గ్రామంలో మునగ, వెదురు సాగుపై రైతులకు సోమవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లందు ఏడిఏ లాల్ చంద్ మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటలను ఏళ్ళ తరబడి వేయడం వలన భూమి సారం తగ్గి దిగుబడులు తగ్గుతూ వస్తున్నాయని మొక్కజొన్న, పత్తి, వరికి ప్రత్యామ్నాయంగా మునగ పంటను సాగు చేయడం వలన పెట్టుబడి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నుంచి రైతులు పొంది, లాభాలు మాత్రం రైతులకే వస్తాయని తెలిపారు. ఒక ఎకరం భూమిలో వెయ్యి మొక్కలు నాటడం ద్వారా. విత్తన ఖర్చు, గుంటలు తీయడానికి మొక్కల సంరక్షణకు ఈజీఎస్ నుంచి రూ. లక్ష వరకు పెట్టుబడి రైతులకు అందజేస్తారన్నారు. వెయ్యి మొక్కలకు సుమారు ఒక లక్ష కాయలు వస్తాయని వాటిని అమ్మడం వలన రూ. లక్ష ఆదాయం వస్తుందన్నారు. మునగ ఆకులను ఎండ బెట్టి అమ్మడం ద్వారా మూడు దఫాలకు కేజీ పౌడరుకు రూ.15 చొప్పున రూ.6750 అదనంగా పొందవచ్చని తెలిపారు. మునగ గింజలను ఎండబెట్టి అమ్మడం ద్వారం నూనెను తీసి కాస్మోటిక్ కంపెనీలు కొంటాయని వివరించారు. అనేక లాభాలు ఉన్న పంటలను ఎన్నుకొని భూముల సారాన్ని పెంచుకోవడమే కాకుండా లాభాలు పొందుతారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రావు, ఎంపీఓ గణేష్ గాంధీ, ఏపీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత యునాని ఆయుర్వేదిక్ మందుల పంపిణీ గుండాల




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** జ్వరం వచ్చిన తర్వాత తీవ్రమైన కాళ్లు ,కీళు ఒళ్ళు నొప్పులు భరించలేని పరిస్థితుల్లో మానాల బ్రదర్స్ ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలో శుక్రవారం 800 మందికి యునాని ఆయుర్వేదిక్ మందులు పంపిణీ చేసిన విషయం విధితమే. ఈ మందులకు విశేష ఆదరణ లభించడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు సోమవారం మరో 800 మందికి ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుండాల ఎస్సై రాజమౌళి, ప్రభుత్వ వైద్యాధికారి మనీష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ గుండాల ఆర్యవైశ్య సంఘం గుండాల మండల అధ్యక్షుడు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్నటువంటి విశేష ఆదరణ ప్రజల విజ్ఞప్తి మేరకు మరో 800 మందికి ఈ యునాని ఆయుర్వేదిక్ మందులను పంపిణీ చేయడం జరిగిందని ఈ యునాని ఆయుర్వేదిక్ మందులు వాడిన తర్వాత ప్రజలు మరికొంతమందికి పంపిణీ చేయాలని కోరడంతో అందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానాల బ్రదర్స్ మానాల నారాయణమూర్తి ,మానాల వీరన్న, మానాల ప్రభాకర్, మానాల శ్రావణ్, మానాల ప్రణీత్, మానాల సతీష్ ఆర్యవైశ్య వాసవి క్లబ్ సభ్యులు గౌరీశెట్టి సత్యనారాయణ ,తవిడిశెట్టి నాగరాజు, తవిడిశెట్టి రాంబాబు, అయితశ్రీశైలం, అయిత పూజిత, నాగమల్లయ్య ,తాటిపల్లి సత్యం, మానాల ఉపేందర్, గోలి కిరణ్ గుండాల ప్రెస్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు బత్తిని సాయన్న, గడ్డం లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో దెబ్బ

### మహారాష్ట్ర - చత్తీస్‌గఢ్ సరిహద్దులోఎన్ కౌంటర్

### ఐదుగురు మావోయిస్టుల మృతి.

### జవాన్ కు గాయాలు

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)** – మావోయిస్టులకు దెబ్బ మీద దెబ్బ తగులుతుంది. ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లతో కీలక నేతలతో పాటు క్యాడర్ను కోల్పోతున్న మావోయిస్టు పార్టీ తాజా గా జరిగిన ఎన్ కౌంటర్ లో మరో ఐదుగురిని కోల్పోయింది. మహారాష్ట్ర – చత్తీస్‌గఢ్ సరిహద్దులోని గడ్చిరోలీ అటవీప్రాంతంలో సోమవారం జరిగిన ఎన్కౌంటర్ లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందగా ఒక జవాన్ గాయపడ్డారు. రెండు రాష్ట్రాల సరిహద్దు గడ్చిరోలీ, నారాయణ్ పూర్ జిల్లాల సరిహద్దు కోఫ్రి భామ్రాగడ్ తాలూకా లోని అటవీప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారనే నిఘా వర్గాల సమాచారంతో సి 60, సి ఆర్ పి ఎఫ్ దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఇరు వర్గాలు ఎదురు పడటంతో భీకరంగా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఎన్కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందగా ఒక జవాన్‌కు గాయాలయ్యాయి. గాయపడ్డ జవాన్ ను జిల్లా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందచేస్తున్నారు. మృత దేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. ఘటనా స్థలంలో సెర్చింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

# కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రం బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ నివాసంలో బిజెపి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. రైతుకు పెట్టుబడి సాయం రూ 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఖరీఫ్ పంట కాలం అయిపోతున్నా నేటికీ పెట్టుబడి సాయం రైతులకు అందలేదన్నారు. మహిళలకు నెలకు రూ 2,500, వృద్ధులకు రూ 4 వేలు పెన్షన్ ఇస్తామని అమలు చెయ్యడంలో కాంగ్రెస్ విఫలమయిందన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు రూ 12 లక్షలు ఇస్తామని సాధ్యం కానీ హామీలను కాంగ్రెస్ ప్రకటించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చెయ్యకపోవటంతోనే ప్రజలు వారికి అధికారాన్ని దూరం చేసారని,ప్రకటించిన హామీలను అమలు చెయ్యని కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత మూటగట్టుకుందన్నారు. ఇందిరమ్మ కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ పేదలను ఇబ్బందులకు గురి చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి కూడా పట్టిందని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ కూడా అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున కాంగ్రెస్ పార్టీని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్ ,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్ ,బిజెపి మండల కార్యదర్శి భూక్య రమేష్ ,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరుపరపు పుల్లారావు ,గోపాల్ రావు ,నర్వనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు లోని రైతు నేస్తం ఫౌండేషన్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని కొర్నె పాడు గ్రామంలోని రైతు నేస్తం ఫౌండేషన్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సందర్శించారు. గత 20 సంవత్సరాలుగా రైతు నేస్తం వెంకటేశ్వరరావు చేస్తున్న వ్యవసాయ మెళుకువలు సేవలను ఆయన కొనియాడారు. ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ఇవ్వటమే కాకుండా ప్రకృతిలో లభించే ఆకులు గోమూత్రం ఆవు పేడ ద్వారా ఆర్గానిక్ ఎరువులను ఎలా తయారు చేసుకోవాలో రైతులకు తెలియజేసి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్న వెంకటేశ్వరరావు సేవలు అమోఘం అని మంత్రి తుమ్మల తెలిపారు. ఈ క్రమంలోనే మల్టీ లేయర్ వ్యవసాయ విధానాలను ప్రత్యక్షంగా చూపించడం పండించిన పంటను యంత్రాల ద్వారా ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే పద్ధతులను తెలియజేయడం ద్వారా రైతులకు అదన ఆదాయ మార్గాలను కల్పిస్తున్న ఫౌండేషన్ సేవలను అభినందించారు. ఈ దిశలోనే ప్రతి రైతు రైతు నేస్తం ఫౌండేషన్ ను ఒక్కసారైనా సందర్శించాలని మంత్రి తుమ్మల అన్నారు. అంతేకాకుండా ఈ ప్రాంత రైతులు పామాయిల్ దృష్టి సారించాలని రైతులను కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయంపై దృష్టి పెట్టావని అక్కడి రైతులకు తెలిపారు. ఈ ఏడాది పత్తి రైతుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని కేంద్రం ఆదేళ్లలో ఉన్న సిసిఐ వారు కూడా కొనడానికి ముందుకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైతు పంట మార్పిడి చేసి లాభసాటి పంటలను వేసుకోవాలన్నారు. ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం చేసే రైతులు తమ పంటలను నేరుగా అమ్ముకోకుండా విలువ జోడించి అంటే ప్రాసెసింగ్ చేసి అమ్ముకుంటే అధిక ధరలు వచ్చి లాభాలు పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా హామీని అమలు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం.



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరుకు మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తూ నినాదాలతో ర్యాలీ నిర్వహించే అనంతరం ఎమ్మార్వో స్వర్ణలత కి మెమొండారం అందజేశారు.ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ మాట్లాడుతూ రేవంత్ సర్కారు హామీలను అమలు చేయకుండా అన్నదాతలను నయవంచనకు గురిచేసిందని. ఇప్పటికే రుణమాఫీ విషయంలో కర్షకులను వంచించిన కాంగ్రెస్ సర్కారు ఇప్పుడు రైతు భరోసా విషయంలోనూ మరోసారి మోసం చేసిందని. ప్రభుత్వం వెంటనే రైతులు,అదేవిధంగా పండించిన పంటకు రూ 500 లు బోనస్ ఇవ్వాలని అన్నారు. డిసెంబర్ 9న చేస్తామన్న రైతు రుణమాఫీ ఇంతవరకు చేయకపోవడం,రైతు లేనిదే రాజ్యం లేదు అనే వాక్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని రైతులకు ఇచ్చిన వంటి అన్ని హామీలు నెరవేరుచాలని అన్నారు.అదేవిధంగా సామాన్య ప్రజలకు ఇచ్చినటువంటి 420 హామీలు 6 గ్యారెంటీలు కూడా అమలు చేయాలని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయకుండా ప్రభుత్వాన్ని నడుపుతూ కాలక్షేపం చేస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వన్ని గద్దె దింపడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు.ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరానికి రూ15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గడచిన వానకాలం రైతుభరోసా ఇవ్వబోమంటే తాము ఊరుకోబోమని తేల్చిచెప్పారు. సబ్ కమిటీ నివేదిక వచ్చాకే యాసంగి సాయం అందిస్తామంటే సహించబోమని తేల్చిచెప్పారు.ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,ఈదర సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,సూది రెడ్డి గోపిరెడ్డి బి ఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరణ

### సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ

### కార్మికుల హర్షం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్లో పనిచేస్తున్న 2349 మంది బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా క్రమబద్ధీకరిస్తూ యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు అన్ని ఏరియాలకు ఉత్తర్వుల పత్రాలను విడుదల చేశారు. సంస్థ లో చేరినప్పటి నుంచి క్యాలెండర్ ఏడాదిలో భూ గర్భ గనుల్లో 190 రోజులు, ఉపరితల గనులు, విభాగాల్లో 240 రోజులు విధులు నిర్వహించిన వారిని రెగ్యులరైజ్ చేశారు. సెప్టెంబరు 1, 2024 తేదీ నుంచి వీరిని జనరల్ మజ్దూర్లుగా గుర్తించినట్లు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఎలాంటి నిరీక్షణ లేకుండా ఏడాదిలో నిర్ణీత మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించడంపై కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.కారుణ్య నియామక ప్రక్రియ కింద సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారసులను ముందుగా బదిలీ వర్కర్లుగా గుర్తిస్తూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భంలో పనిచేయడానికి యాజమాన్యం పోస్టింగులు ఇస్తుంటుంది. ఈ విధంగా గనులకు కేటాయించబడిన బదిలీ వర్కర్లు ఏడాదిలో కనీసం 190 మస్టర్లు (పని దినాలు) పనిచేసి నట్లయితే వారిని జనరల్ మజ్దూర్లుగా యాజమాన్యం గుర్తిస్తుంది. ఉపరితల గనులు, విభాగాల్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేయాల్సి ఉంటుంది. గతంలో ఈ ప్రక్రియ కు ఏళ్ల తరబడి సమయం తీసుకుంటూ ఉండేవారు. కాగా సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవ తీసుకొని ఉద్యోగం చేరిన వారు ఏడాదిలో 190 మస్టర్లు పూర్తి చేయగానే ప్రమోషన్ ఇవ్వాలని పర్సనల్ విభాగం అధికారులను ఆదేశించారు. సింగరేణిలో ఒకేసారి 2349 మందిని జనరల్ మజ్దూర్లుగా ఉద్యోగ ఉన్నతి కల్పించిన నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అంకిత భావం, క్రమశిక్షణతో పనిచేయాలని సీఎండీ సూచించారు.